విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:32 | volume: 1, Issue:32 | శుక్రవారం 29 ఆగష్టు 2025 పేజీలు : 8 వెల : 3.00


## అమెరికా ఆంక్షలతో

### అడియాసలైన ట్రక్ డ్రైవర్ల ఆశలు




విదేశీ ట్రక్ డ్రైవర్లకు వర్క్ వీసాలు, వాణిజ్య డ్రైవింగ్ లైసెన్సుల (సీడీఎల్) జారీని అమెరికా నిషేధించడంతో మన దేశంలో వేలాది యువకుల ఆశలు, ఆకాంక్షలకు విఘాతం ఏర్పడే పరిస్థితి తలెత్తింది. ముఖ్యంగా పంజాబ్, హర్యానా రాష్ట్రాలలోని ట్రక్ డ్రైవర్లకు అమెరికా నిషేధం శరాఘాతమే. ఎందుకంటే అమెరికాలో ట్రక్కులు నడుపుతూ ఆదాయాన్ని పెంచుకోవాలని, గౌరవాన్ని పొందాలని వారు భావిస్తారు. అమెరికా ట్రక్ పరిశ్రమ ఎంతోమంది విదేశీయులను ఆకర్షిస్తోంది. అక్కడ జీతాలు ఎక్కువగా ఉంటాయి. జీవన శైలి సురక్షితంగా ఉంటుంది. ఓపెన్ రోడ్డుపై ప్రయాణంలో వారికి స్వేచ్ఛ లభిస్తుంది. ఈ కారణాలతో అమెరికా ట్రక్ పరిశ్రమ విదేశీయులను.. ముఖ్యంగా భారతీయులను అయస్కాంతంలా ఆకర్షిస్తోంది. అక్కడ మెరుగైన జీవితం గడపగలమని అనేక మంది కలలు కంటుంటారు. అయితే ఇప్పుడు ఆ కలలన్నీ కల్లలయ్యాయి. విదేశీ డ్రైవర్లకు వర్క్ వీసాలు, సీడీఎల్‌లు జారీ చేయడంపై ట్రంప్ ప్రభుత్వం తక్షణమే నిషేధం విధించింది. ఈ నిర్ణయం భారతీయ డ్రైవర్ల పైన, వలస వెళతామని అనుకుంటున్న వారి పైన ప్రభావం చూపబోతోంది. అమెరికాలో ట్రక్ డ్రైవర్లకు మైలుకు సగటున 0.60–0.70 డాలర్లు ఇస్తారు. రోజుకు ఐదారువందల మైళ్ల ప్రయాణం ఉంటుంది. అంటే ఒక ట్రక్కు డ్రైవరు సగటున నెలకు రూ. 4.2 లక్షల నుంచి రూ. 6.7 లక్షలు సంపాదిస్తాడు. కొందరు యజమానులు గంటకు రూ. 1,680–రూ. 2,520 చెల్లిస్తారు. ఇది అనుభవం, ప్రదేశం, యజమానిపై ఆధారపడి ఉంటుంది. ఏదేమైనా సగటున ఏడాదికి రూ. 40 లక్షల జీతం లభిస్తుంది. వాల్‌మార్ట్, అమెజాన్ వంటి కంపెనీలైతే సీజనల్ డ్రైవర్లకు రూ. 92 లక్షల వరకూ ఇస్తున్నాయి. పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు చెందిన ట్రక్కు డ్రైవర్లు... ముఖ్యంగా సిక్కులు అమెరికాలో అధిక సంఖ్యలో పనిచేస్తున్నారు. చట్టబద్ధంగా పనిచేస్తున్న వారిని తక్షణం కలిగే ముప్పు ఏమీ లేనప్పటికీ వీసాల రెన్యువల్ కష్టమవుతుంది. నిషేధం కొనసాగిన పక్షంలో వేలాది మంది భారతీయ ట్రక్ డ్రైవర్లు ఉద్యోగాలనో లేదా భవిష్యత్ అవకాశాలనో కోల్పోతారు.

## తెలంగాణ బీఎస్పీ చీఫ్‌గా ఇబ్రాం శేఖర్



హైదరాబాద్ : తెలంగాణ బహుజన్ సమాజ్ పార్టీకి నూతన రథసారధి వచ్చారు. పార్టీ జనరల్ సెక్రెటరీతో పాటు బడంగ్‌పేట మున్సిపాలిటీకి డిప్యూటీ మేయర్‌గా పని చేసిన ఇబ్రాం శేఖర్‌ను అధ్యక్షుడిగా ఆ పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి నియమించారు. బుధవారం లక్నోలో జరిగిన సమావేశంలో ఈ ప్రకటనను అధికారికంగా వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం రాష్ట్ర అధ్యక్ష పదవికి మంద ప్రభాకర్ రాజీనామా చేశారు. దీంతో నూతన అధ్యక్షుడు ఎంపిక అనివార్యం అయింది. దీంతో అధ్యక్ష పదవికి నామినేషన్లు తీసుకున్నారు. సుమారు ఎనిమిది మంది అధ్యక్ష పదవికి పోటీపడగా.. ఎప్పటి నుంచో అధ్యక్ష రేసులో ముందు వరుసలో ఉన్న ఇబ్రాం శేఖర్‌కే అవకాశం దక్కింది. గతంలో ఎమ్మార్పీఎస్‌లో పనిచేసిన ఇబ్రాం శేఖర్.. 2013లో బీఎస్పీ ఫౌండర్ కాన్షీరాం ఆశయాలతో బీఎస్పీలో చేరారు. ఇక అప్పటి నుంచి పార్టీలో వివిధ పదవుల్లో కొనసాగుతూ వచ్చారు. రెండు సార్లు జనరల్ సెక్రెటరీగా, ఒకసారి స్టేట్ సెంట్రల్ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బీఎస్పీ నుంచి పలుమార్లు ఎన్నికల్లో గెలిచిన ఏకైక నాయకుడిగా ఆయనకు మంచి పేరుంది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఏరియల్ సర్వే

- ఏరియల్ వ్యూ ద్వారా గోదావరి, ఎల్లంపల్లి ప్రాజెక్ట్ పరిశీలన...
- కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తాం...
- మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవు...
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి...



కామారెడ్డి : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయి. కుండపోతగా కురుస్తున్న వానలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, పెద్దపల్లి జిల్లాల్లో వచ్చిన వరదలతో పలువురు చిక్కుకుపోయారు. ఈ నేపథ్యంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(గురువారం) ఏరియల్ సర్వే నిర్వహించారు. సీఎం బృందం బేగంపేట ఎయిర్‌పోర్టు నుంచి బయల్దేరి పెద్దపల్లి జిల్లాకు చేరుకున్నారు. ఏరియల్ వ్యూ ద్వారా గోదావరి, ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. సీఎం రేవంత్‌రెడ్డి వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ



సీఎస్, డీజీపీ జితేంద్ర, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు గోదావరి జలాలు గుండెకాయ అని ఉద్ఘాటించారు. కాళేశ్వరంపై జస్టిస్ పీసీ ఘోష్ ఇచ్చిన నివేదికపై అసెంబ్లీలో చర్చిస్తామని పేర్కొన్నారు. మామ, అల్లుడు ఎన్ని కుట్రలు చేసిన పాపాలు పోవని విమర్శించారు. అల్లుడు స్వాతిముత్యం.. మామ ఆణిముత్యమని ఎద్దేవా చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లలో నీళ్లు నింపితే గ్రామాలే కొట్టుకుపోతాయని చెప్పుకొచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో లోపాలు ఉన్నాయని వెల్లడించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో సాంకేతిక వైఫల్యం ఉందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో డిజైన్లు, నిర్మాణం, నిర్వహణ లోపం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## మహా గణపతి దర్శనం కోసం తరలివస్తున్న లక్షలాది మంది భక్తులు

– 24 గంటల్లో ఏకంగా 4 లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్నారు

ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడానికి భక్తులు తండోపతండాలుగా తరలివస్తున్నారు. కేవలం హైదరాబాద్‌లోని



వాళ్లు మాత్రమే కాకుండా.. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద ఎత్తున జనం మహా గణపతి దర్శనం కోసం వస్తున్నారు. రెండో రోజు కూడా భక్తుల రద్దీ కొనసాగుతోంది. 24 గంటల్లో ఏకంగా 4 లక్షల మంది భక్తులు ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకున్నారు. గణనాథుని ప్రాంగణంలో యువతీ,యువకులు సెల్ఫీలు తీసుకుంటూ మురిసిపోతున్నారు. ఇక, భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దాదాపు 600 మంది పోలీసులు గణపయ్య ప్రాంగణంలో గస్తీ కాస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకుంటున్నారు. పోలీసులతో పాటు 60 సీసీ కెమెరాలతో భద్రతా పర్యవేక్షణ జరుగుతోంది. సెప్టెంబర్ 6వ తేదీ సాయంత్రం వరకు ప్రతిరోజూ ఉదయం 6 నుండి రాత్రి 11 గంటల వరకు భక్తులు దర్శనం చేసే అవకాశం కల్పిస్తున్నారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు ఖైరతాబాద్ పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించనున్నారు. రాజస్థాన్‌కు చెందిన రేష్మ అనే గర్భిణి వినాయక చవితి రోజున ఖైరతాబాద్ మహా గణపతిని దర్శించుకోవడానికి వెళ్లింది. సాధారణ భక్తులతో పాటు క్యూలైన్లో నిల్చుని ఉంది. ఉన్నట్టుండి నొప్పులు మొదలయ్యాయి. ఆమె క్యూలైన్‌లోనే కిందపడిపోయింది. దీంతో అప్రమత్తమైన స్థానికులు ఆమెకు ప్రసవం చేశారు. అనంతరం ఆమెను కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తరలించారు. తల్లి,బిడ్డా ఇద్దరూ క్షేమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించారు.

## ఇలాంటి వర్షం ఎన్నడూ పడలేదు

– లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...
– హరీశ్ రావు...



మెదక్, సిద్దిపేట జిల్లాల వాసులను భారీ వర్షాలు, వరదలు అతలాకుతలం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తోంది. ఎమ్మెల్యే హరీశ్ రావు టీం ముందుగా మెదక్ జిల్లాలోని రాజాపేట గ్రామంలో వరదలో చిక్కుకొని చనిపోయిన సత్యం కుటుంబాన్ని పరామర్శించడంతోపాటు పలు ప్రాంతాల్లో పరిస్థితిని దగ్గరుండి సమీక్షించారు. అనంతరం సిద్దిపేట పట్టణ కేంద్రంలో లోతట్టు ప్రాంతాలను ఎమ్మెల్యే హరీశ్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. గతంలో ఎన్నడూ లేని విధంగా సిద్దిపేటలో 10 సెంటీమీటర్ల వర్షం పడిందన్నారు. తొగుట మండలంలో 20 సెంటీమీటర్ల వర్షం పడి ప్రజలు ఇబ్బంది పడ్డారని.. గత 20 సంవత్సరాలలో సిద్దిపేటలో ఇలాంటి వర్షం ఎప్పుడు పడలేదన్నారు. లోతట్టు ప్రాంతాలలో తక్కువ ధరకు వస్తున్నాయని ఇల్లు నిర్మించుకునే విషయంలో ప్రజలు ఆలోచించుకోవాలన్నారు. రానున్న రోజుల్లో ప్రజలు సెట్ బ్యాక్ లేకుండా ఇల్లు నిర్మించుకోకూడదని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రజలు ఆందోళన చెందొద్దని మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షణ చేయాలని నిర్దేశించినట్టు హరీశ్ రావు చెప్పారు.

## పలు రైళ్లు రద్దు, మరికొన్ని దారి మళ్లింపు



– పలు రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే శాఖ
– ప్రయాణికుల కోసం హెల్ప్ లైన్ నెంబర్లు ఏర్పాటు

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాల వల్ల దక్షిణ మధ్య రైల్వే శాఖ పలు రైళ్లను రద్దు చేసింది. మరికొన్ని రైళ్లను మళ్లించింది. భారీ వర్షాల కారణంగా పట్టాలపైకి పైనుంచి వరదలు వస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకుంది. వరద దృష్ట్యా రైళ్ల దారి మళ్లింపు సంఖ్య పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. కామారెడ్డి జిల్లాలో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ డివిజన్ పరిధిలోని బిక్కనూర్ – తల్మడ సెక్షన్, అక్కన్నపేట్ – మెదక్ సెక్షన్‌లో రైలు పట్టాలపై భారీగా వరదనీరు ప్రవహించడంతో పలు రైళ్లను రద్దు చేయడంతో పాటు, కొన్ని రైళ్లను దారి మళ్లించడంతో పాటు, మరికొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది.

## యూపీలో దారుణం..

### భార్యను చంపిన కానిస్టేబుల్





రాజస్థాన్‌లో వరట్న వేధింపులకు మూడేళ్ల కుమార్తెతో సహా లెక్చరర్ సజీవదహనమైన ఘటన మరువక ముందే తాజాగా ఇదే తరహాలో యూపీలో మరో అబల ప్రాణాలు కోల్పోయింది. దేవేంద్ర–పరుల్(32) భార్యాభర్తలు. దేవేంద్ర పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. పరుల్ నర్సు శిక్షణ పొందింది. ఇటీవలే రాంపూర్ నుంచి బరేలీకి దేవేంద్ర బదిలీ అయ్యాడు. అయితే అదనపు కట్నం తీసుకురావాలంటూ పరుల్‌ను దేవేంద్ర హింసిస్తున్నాడు. సెలవుపై ప్రస్తుతం దేవేంద్ర ఇంట్లోనే ఉంటున్నాడు.అయితే నారంగ్‌పూర్ గ్రామంలో ఉండగా మళ్లీ కట్నం కోసం గొడవలు మొదలయ్యాయి. ఈ క్రమంలో పరుల్‌కు దేవేంద్ర, బంధువులు నిప్పంటించారు. దీంతో తీవ్రగాయాలయ్యాయి. పరిస్థితి విషమంగా ఉండడంతో ఢిల్లీకి తరలించారు. చికిత్స పొందుతూ పరుల్ ప్రాణాలు కోల్పోయింది. దీంతో అమ్రోహా జిల్లా పోలీసులు ఆరుగురు కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు. కానిస్టేబుల్ దేవేంద్ర సహా కుటుంబ సభ్యులపై కేసు బుక్ చేశారు. పరుల్ సోదరుడి ఫిర్యాదు మేరకు భర్త దేవేంద్ర, అతని తల్లి, సోను, గజేష్, జితేంద్ర, సంతోష్ అనే నలుగురు మగ బంధువులపై గృహ హింస, హత్యాయత్నం వంటి కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. ప్రస్తుతం ఆరుగురు నిందితులంతా పరారీలో ఉన్నారని.. గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు.

## రైతులకు యూరియా సరఫరా చేయాలని ఏఐకేఎస్ సిపిఐ వినతిపత్రం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలంలో రైతాంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు ఏఐకేఎస్ సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కి వినతిపత్రం అందించారు. రైతులకు పంట సీజన్ దృష్ట్యా తగినంత యూరియా ఎరువును సమయానికి సరఫరా చేయాలని, మార్కెట్‌లో అధిక ధరలు ఆపేందుకు చర్యలు తీసుకోవాలని కమిటీ నేతలు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎరువుల కొరతను తీర్చాలని, వ్యవసాయానికి అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉంచాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగం రక్షణ కోసం పోరాటం కొనసాగిస్తామని సిపిఐనాయకులు హెచ్చరించారు.

## వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** : మల్కాజిగిరి చౌరస్తాలో వికలాంగుల హక్కుల పోరాట సమితి 18వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వి. హెచ్. పి. ఎస్ అధ్యక్షులు ఎన్. వినయ్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షులు ఎన్. వినయ్ జెండా ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద. కృష్ణ మాదిగ 2007లో స్థాపించిన వికలాంగుల హక్కుల పోరాట సమితి ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ద్వారా వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, చేనేత కార్మికులకు పెన్షన్ సదుపాయాలను సాధించిందని గుర్తు చేశారు. ఆనాటి పోరాటాల ఫలితంగానే పెన్షన్‌లు రూ. 200 నుండి వృద్ధులకు, వితంతువులకు, కార్మికులకు రూ. 2000కు, వికలాంగులకు రూ. 200 నుండి రూ. 4000 వరకు పెరిగాయని తెలిపారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 20 నెలలు అవుతున్నా కొత్తగా పెన్షన్‌లు మంజూరు చేయకపోవడం దురదృష్టకరమని విమర్శించారు. గత 6,7 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పెన్షన్‌లను తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 9న పెరేడ్ గ్రౌండ్స్‌లో "మహాగర్జన" నిర్వహించనున్నట్టు ఎన్. వినయ్ స్పష్టం చేశారు. పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకోవచ్చని ఎం. ఆర్. పి. ఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జ్ తిప్పరపు లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జర్నలిస్ట్ ఫోరం నాయకులు మనోహర్, వి. హెచ్. పి. ఎస్ నాయకులు షైక్ షబానా, ఎన్. శాంతబాయి, బండారి లక్ష్మి, వై. రాము, ఎల్. సోను, పి. రజిత, వెంకటేష్, ఆర్. జ్యోతి, కౌసర్ బేగం, అన్నపూర్ణమ్మ, కీర్తి, ముత్తమ్మ, పోచమ్మ, ప్రకాష్, సరస్వతి, భారతమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

## భూదేవి నగర్‌లో రైల్వే స్టేషన్‌కు కొత్త గేటు ఏర్పాటు దిశగా చర్యలు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** :మల్కాజ్గిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవి నగర్ రైల్వే స్టేషన్ దక్షిణ భాగంలో పాదచారులు సులభంగా వెళ్లేందుకు నూతన గేటు ఏర్పాటుపై రైల్వే మరియు విద్యుత్ శాఖ అధికారులతో కలిసి జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించారు. భూదేవి నగర్,కానాజిగూడ,అంబేద్కర్ నగర్,ఇందిరానగర్ పరిసర కాలనీల ప్రజలు రైల్వే స్టేషన్‌కు సౌకర్యవంతమైన మార్గం కల్పించాలని చేసిన విన్నపం మేరకు ఈ పరిశీలన జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ,స్థానిక ప్రజలకు రైల్వే స్టేషన్ చేరుకోవడంలో ఈ గేటు ఎంతో ఉపయోగపడుతుంది. త్వరితగతిన అవసరమైన చర్యలు తీసుకుని దారి ఏర్పాటుకు సహకరించాలి అని అధికారులను ఆదేశించారు. దీనిపై అధికారులు సానుకూలంగా స్పందించారు. ప్రజల విన్నపంపై స్పందించి చర్యలు ప్రారంభించినందుకు స్థానికులు ఎమ్మెల్యేకి, రైల్వే మరియు విద్యుత్ శాఖ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు ప్రాంజల్ కేసరి, బ్రహ్మానందం, అన్వర్ అహ్మద్, విద్యుత్ శాఖ అధికారులు డి. ఇ. సుబ్బారెడ్డి, ఎ. డి. ఇ. రామాచారి, బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, విజయ్ శేఖర్, మోసిన్, సురేష్, శ్రీనివాసులు, జమధర్ ముత్యాలు, జనార్ధన్, అరవింద్ మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## మచ్చబొల్లారం గంగపుత్ర కాలనీలో యూజీడీ సమస్య పరిష్కారం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** : మల్కాజిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రజల వినతికి వెంటనే స్పందించారు. మచ్చబొల్లారం గంగపుత్ర సంగం, కృష్ణా నగర్ కాలనీ పరిధిలో గత 5 రోజులుగా యూజీడీ సిల్ట్ సమస్యతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యపై సమాచారం అందుకున్న వెంటనే ఎమ్మెల్యే ఇంజనీరింగ్ విభాగం ఏఈ. రవళి ఫోన్ చేసి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. డోలీ రమేష్ (మాజీ కౌన్సిలర్) నాయకత్వంలో, జావీద్, మహేష్ యాదవ్ తదితరుల సమన్వయంతో సమస్యపై చర్యలు తీసుకొని తాత్కాలిక పరిష్కారం కల్పించారు. స్థానికులు వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కి మరియు అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# మన వార్త పత్రిక మల్కాజ్గిరిలో ప్రారంభం ...



**–ప్రజల ఆకాంక్షలకు వేదిక..**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** :విఘ్నాలను తొలగించి ఆనందం, ఐశ్వర్యం, విజయాలను ప్రసాదించే వినాయక చవితి సందర్భంలో మల్కాజ్గిరి నియోజకవర్గ ప్రజలకు మరొక శుభవార్త అందింది. "మన వార్త" తెలుగు దినపత్రిక ఈరోజు నుండి అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. ఈ సందర్భంగా ఆల్వాల్ సర్కిల్ లోని కోకూర్ భరత్ నగర్ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడిలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు సామాజిక సేవకుడు తుడిమెళ్ల మల్లికార్జున్ కు రిపోర్టర్ అంతోని పత్రికను అందజేశారు. మల్లికార్జున్ మాట్లాడుతూ, "ప్రజలకు నిజమైన సమాచారాన్ని అందించే వేదికగా 'మన వార్త' నిలవాలని కోరుకుంటున్నాను. ఈ పత్రిక సమాజానికి అద్దం పట్టి అభివృద్ధికి దోహదం చేయాలి" అని అన్నారు. ప్రారంభ కార్యక్రమంలో బండి రాజు గౌడ్, శివరాజ్, పాల్గొన్న స్థానికులు, పత్రిక ప్రారంభాన్ని స్వాగతిస్తూ, మల్కాజ్గిరి అభివృద్ధి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఇది ఒక బలమైన వేదికగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.

## సుజాతనగర్ మండలంలో అక్రమ ఇసుక రవాణా ... రైతులపై దాడులు, రహదారులు గుంతల మయం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28( మన వార్తా ప్రతినిధి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సీతంపేట నుండి ఎదులవాగుకు వెళ్లే డొంకదారి, రాఘవపురం రోడ్డుపై అక్రమ ఇసుక రవాణా విస్తృతంగా జరుగుతోంది. స్థానిక రైతులు చెబుతున్న వివరాల ప్రకారం రాత్రింబవళ్లు ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తూ రోడ్లను పాడుచేస్తున్నారు. పంట చేనులకు వెళ్లే దారిలో ఇసుక ఫారాలతో రహదారులు గుంతల మయమవుతుండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొలాలకు వెళ్ళే సమయంలో ట్రాక్టర్ల రాకపోకల కారణంగా దారులు ప్రమాదకరంగా మారాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. "మేము పంట చేనులకే వెళ్లలేని పరిస్థితి. ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తూ గుంతలు చేసి రోడ్లు పాడు చేస్తున్నారు. మేము అడిగితే తిరగబడి దాడి చేస్తారు, బెదిరింపులు కూడా చేస్తున్నారు" అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికుల వాణి ప్రకారం, అక్రమార్కులు ఇసుక పై సంపాదన కోసం ఎలాంటి భయం లేకుండా వ్యవహరిస్తున్నారు. "మా సమస్యలను ఎవరికైనా చెప్పుకోండి" అనే ధోరణితో తిరగబడుతున్నారని రైతులు తెలిపారు. ఈ పరిస్థితిని అరికట్టేందుకు సంబంధిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని, రోడ్లను పునరుద్ధరించి, అక్రమ ఇసుక రవాణాపై గట్టి చర్యలు చేపట్టాలని సీతంపేట, సుజాతనగర్ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## టీ.ఎన్.ఆర్. ఎన్‌క్లేవ్‌లో యూజీడీ సమస్యపై ఎమ్మెల్యే పరిశీలన



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** :మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మచ్చ బొల్లారం టీ.ఎన్.ఆర్. ఎన్‌క్లేవ్‌ను సందర్శించి అక్కడి సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమం డోలీ రమేష్ (మాజీ కౌన్సిలర్) ఆధ్వర్యంలో జరిగింది. స్థానికంగా అవుట్‌లెట్ లేకపోవడం వల్ల యూజీడీ సమస్యలు ఎదురవుతున్నాయని నివాసితులు ఎమ్మెల్యేకి వివరించారు. సైట్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో అధికారుల తరపున మేనేజర్. సుజయ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంద శోభన్ బాబు, మొహమ్మద్ జావీద్, మహేష్ యాదవ్, హరిత తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మార్వో, ఎంపీడీవోకు వినతి పత్రాలు అందజేత



**–కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి లక్ష్మణ్ గౌడ్..**

**గజ్వేల్ ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా ములుగు మండల కేంద్రంలో గురువారం మండల బిజెపి అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్, ఆధ్వర్యంలో బిజెపి నాయకులతో కలిసి ,మండల కేంద్రంలో ఎమ్మార్వో ,ఎంపీడీవోకు వినతిపత్రం అందజేసిన అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు, రైతులకు రెండు లక్షల రుణమాఫీ పూర్తిగా కాలేదని, 2000 పింఛన్ నుండి 4000 పెంపుకు ఇంకా ఆమోదం లభించలేదని, వికలాంగుల పింఛన్లు పెంచలేదని, మహిళలకు 2500 గృహలక్ష్మి పథకం అమలు కాలేదని, ఉచిత బస్సు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, 500 గ్యాస్ అనేది పూర్తిగా అమలు కావడంలేదని,అన్నారు, రాష్ట్రంలో అకాల వర్షాలు పడి, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని రైతులకు సకాలంలో యూరియా అందక గోసపడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిపాలనపై దృష్టి పెట్టాలని అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి సిద్దిపేట జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి కట్ట భాగ్యలక్ష్మి, బిజెపి జిల్లా నాయకులు రమేష్ యాదవ్, నాయకులు ఆనంద్, నక్క హరికృష్ణ, శ్రీకాంత్, కృష్ణ యాదవ్, జగన్, ఆర్విన్,ప్రవీణ్ గౌడ్, స్వామి, దినేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## "మన వార్త"మల్కాజ్గిరి ప్రజలకు ఒక కొత్త స్వరం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 28 మన వార్త** :మల్కాజ్గిరి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను వెలుగులోకి తెచ్చి, అభివృద్ధి పథంలో నడిపించే లక్ష్యంతో "మన వార్త" తెలుగు దినపత్రిక ఆవిష్కృతమైంది. వినాయక చవితి రోజున ప్రారంభమైన ఈ పత్రికను వెంకటాపురం కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ స్వీకరించారు. ప్రజలకు నిజమైన సమాచారమే బలమైన ఆయుధం. 'మన వార్త' సమాజానికి అద్దం పట్టే వేదిక అవుతుంది అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పత్రిక మల్కాజ్గిరి అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, మరియు పారదర్శక సమాచారానికి కట్టుబడి ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భారీ వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు పంటలను పరిశీలించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**నార్సింగి ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి)** నార్సింగి మండలంలో ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలతో మండలంలో ఏర్పడ్డ విపత్కర పరిస్థితులలో యుద్ధ సైనికులుగా పని చేసిన మండల అధికారులు, మండల యువకులు, బీజేపీ నాయకులకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు అభినందించారు. గురువారం మండలంలో ఎంపీ పర్యటించి వల్లభాపూర్ వద్ద జాతీయ రహదారి 44 పై, నార్సింగి – మీర్జాపల్లి రోడ్డు, వరద ఉధృతికి నీట మునిగిన, ఇసుక మేటలు గా మారిన పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ గత రెండు రోజులుగా ఏకధాటిగా కురుస్తున్న అతి భారీ వర్షాల కు రోడ్లు తెగడంతో పాటు పంట పొలాల లో పంట నీట మునగడం తో పాటు వరదకు వచ్చిన ఇసుక పొలాలలో మేటలు వేసిందని, రెవెన్యూ, వ్యవసాయ అధికారుల ప్రాధమిక అంచనాల మేరకు ఒక్క నార్సింగి మండలం లోనే 260 ఎకరాలలో పంట నష్టం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ దగ్గర జాతీయ రహదారి 44 పై వరద నీటి ప్రవాహానికి కట్టిన కల్వర్ట్ చిన్నగా ఉండడం, నీటి ఉధృతి ఎక్కువగా ఉండడం తో రోడ్డు తెగి రహదారి పై ప్రయాణించే వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడిందని అన్నారు. పోలీస్, రెవెన్యూ అధికారుల తో పాటు మండల యువత, బీజేపీ నాయకులు కలిసి కట్టుగా సమస్యను పరిష్కరించారని, ఇది హర్షించదగ్గ విషయమని, వారికి ప్రత్యేకంగా అభినందించారు. మరో 24 గం వర్షాలు ఉన్నాయన్న హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని, అనవసర ప్రయాణాలను మానుకోవాలని సూచించారు. విద్యుత్ అధికారులు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, ఒక వేళ విద్యుత్ సరఫరా లైన్ లు తెగితే వెంటనే సరఫరా ను నిలిపి వేయాలని, తద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. మండలంలో ఇళ్లు కూలయన్న విషయం తన దృష్టికి వచ్చిందని, రెవెన్యూ శాఖ అధికారులతో చర్చించి వారికి నష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటానని అన్నారు. పూరి పాకలు, గుడిసెలు, పెంకుటిళ్ళలో ఉన్న వారిని రెవెన్యూ అధికారులు స్లాబ్ ఇండ్లలో, కమ్యూనిటీ హాల్ లకు తరలించాలని, కురుస్తున్న వర్షాలకు



ఇండ్లు కూలితే పూడ్చుకోలేని నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఉదయం కేంద్ర మంత్రి రాజ్నాథ్ సింగ్ బీజేపీ తెలంగాణ ఎంపీ లతో రాష్ట్ర పరిస్థితుల పై చర్చించారని, కేంద్ర ప్రభుత్వం తరపున కూడా ఆదుకునేందుకు ప్రయత్నిస్తానని అన్నారు. బీజేపీ నేతలు క్షేత్ర స్థాయిలోనే ఉండాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశించారని, పార్టీ నేతలు క్షేత్ర స్థాయిలో ఉండి ప్రజలకు అండగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ గ్రేస్ బాయి, ఎస్ఐ బీమరి సృజన, ఎంపీడీఓ ఆనంద్, పీఆర్ ఏఈ అభినవ్, ఇరిగేషన్ ఏఈ సాయి కిరణ్, ఇంచార్జి మండల వ్యవసాయ అధికారి హరి ప్రసాద్, విస్తరణ అధికారినులు విజృంభణ, దివ్య, నార్సింగి ఈఓ నాగభూషణం, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకుంటున్న త్రిశూల్ యూత్ గణనాథుడి మండపం



**మల్యాల, ఆగష్టు 28(మన వార్త ప్రతినిధి)** మల్యాల కేంద్రంలోని త్రిశూల్ యూత్ ఆధ్వర్యంలో రూపొందించిన గణేష్ మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంటుంది. సాక్షాత్తు ఏడుకొండల వెంకటేశ్వర స్వామి ఆలయ గర్భగుడి తరహాలోనే మండపాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. దీంతో వెంకటేశ్వరుని సన్నిధిలోనే గణేశుడు కొలువుదీరినట్టున్నాడు. ప్రతిఏటా చిన్నపాటి మట్టి విగ్రహాన్ని ప్రతిష్టిస్తూ, మండపాన్ని వినూత్నరీతిలో తీర్చిదిద్దుతూ యూత్ సభ్యులు గ్రామంలోనే పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

# శివాలయం జలమయం..



**-ఆలయ ఆవరణలో వర్షపు నీరు...**
**-భక్తులు, అన్నార్థులు ఇక్కట్లు...**
**-మురికి కాలువ నిర్మించాలి...**

**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):** వర్షాల కారణంగా శివాలయంలో వర్షం,వరద నీరు భారీగా చేరి భక్తులు, అన్నార్థులు ఇబ్బంది పడుతున్నారు.జమ్మికుంట పట్టణంలోని అతి పురాతనమైన శివాలయం బొమ్మల గుడి లో ఆలయ,మున్సిపల్ అధికారులు నిలక్ష్యంతో స్వామివారి భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే భక్తులలో ఆందోళన మొదలవుతుంది.మురుగు కాలువల లేకపోవడంతో తేలికపాటి వర్షానికి వర్షపు నీరు ఆలయ గజస్థంబం ఆవరణలోకి నీరు నిలచి ఆలయం జలమయమై చెరువును తలపిస్తుంది.భక్తులు ఆలయం లోపలికి వెళ్ళడానికి ఇబ్బందులు పడుతున్నారు.అతిపురాతనమైన ప్రసిద్ధి చెందిన ఆలయమైన శివాలయంలో కొన్ని సంవత్సరాలుగా ఇలాటి పరిస్థితి ఎదురవడంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వందల ఏళ్ల కిందట వెలసిన బొమ్మల గుడి శ్రీ విశ్వేశ్వర స్వామి శివాలయం పట్టణం తోపాటు సమీప ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలివస్తుంటారు.శివరాత్రి వంటి పండుగలకు భక్తులు సమర్పించే కానుకలు,అర్చన,దర్శనం ద్వారా స్వామివారికి అధిక ఆదాయం వస్తుంది.మురికి కాలువ నిర్వహణపై నిర్లక్ష్యం,ఆదాయంపై మోజుతో ఇలాంటి పరిస్థితి ఎదురవుతుందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.భక్తుల మనోభావాలను, అన్నార్దుల ఇబ్బందులు దృష్టిలో వుంచుకొని ఆలయం చేరి,నిలిచిన నీరు బయటికి వెళ్ళేలా మురికి కాలువ నిర్మాణం చేపట్టాలని,శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని భక్తులు, అన్నార్థుకు,సేవాసమితి సభ్యులు కోరుతున్నారు.

## లోతట్టు ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్...



**జమ్మికుంట, ఆగస్టు 28( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని లోతట్టు ప్రాంతాలు హౌసింగ్ బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, హరితనగర్, కృష్ణ కాలనీ, ఆబాదీ జమ్మికుంట ప్రాంతాలలో మేనేజర్ జి రాజిరెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారులు శ్రీధర్, మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్లు మహేష్, సదానందం, ఈ ఈ శ్రీకాంత్ లు పలు వార్డులలో తిరిగి లోతట్టు ప్రాంతాలను పరిశీలించారని, గురువారం ఉదయం నుండి తహసీల్దార్ వెంకట రమణ, పట్టణ సిఐ రామకృష్ణ గౌడ్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ముందు జాగ్రత్త చర్యలుగా బుదవారం రాత్రి నుండి మున్సిపల్ శానిటేషన్ అధికారుల, సిబ్బంది పని చేశారని, రాబోయే మరో రెండు రోజుకు అధిక వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ముందుగానే శిథివస్థలో ఉన్న పలు ఇండ్లను నోటీసులు ఇచ్చి కూల్చి వేశామని, మిగిలిన మరికొన్ని శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని వారు చుట్టాల ఇంటికి, సురక్షితమైన ప్రాంతాలకు తరలివెళ్ళాలని ఆయన సూచించారు. ఈ వర్షాల వల్ల అంటువ్యాధులు అధికంగా ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫాగింగ్, బ్లీచింగ్, లైన్ మిక్స్ చేశామని, గత 15-20 రోజుల క్రితం నీరు నిల్వ ఉన్న చోట గం ఫిష్, ఆయిల్ బాల్స్ వేసినట్లు ఆయన తెలిపారు. ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, ఇండ్లలో నీరు నిల్వ ఉన్న తొట్టిలో, కొబ్బరి బొండాలలో, టైర్లతో పాటు పలు వస్తువులలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దాని వల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ఈ వర్ష కాలంలో కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆయన సూచించారు. కమిషనర్ వెంట మున్సిపల్ అధికారులు, మున్సిపల్ జవాన్లు, పరిశుద్య కార్మికులు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలకు కూలిన ఇండ్లు, బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించిన అధికారులు




**చిన్న శంకరంపేట ఆగష్టు 28 (మన వార్త ప్రతినిధి)** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చిన్న శంకరంపేట మండలంలో చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్నాయి మండలంలోని ధర్పల్లి, గ్రామానికి నలువైపులా రోడ్లు కొట్టుకుపోవడంతో రాకపోకలను నిలిపివేశారు, గురువారం ఎంపీడీవో దామోదర్ మండల అధికారులు మండలంలోని వివిధ గ్రామాలలో పర్యటించి వర్షానికి దెబ్బతిన్న ఇండ్లు చెరువులను పరిశీలించారు, మండలంలో 64 ఇండ్లు స్వల్పంగా దెబ్బతిన్నాయని ఐదు ఇల్లు పూర్తిగా దెబ్బతిన్నాయని దెబ్బతిన్న ఇండ్ల బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఎంపీడీవో దామోదర్ తెలిపారు. మండలంలోని జంగారాయి తాండాకు చెందిన ధరావత్ నాను, శాలిపేట గ్రామానికి చెందిన కీసరి మల్లేశం, మదూర్ గ్రామానికి చెందిన పిరంగల యాదగిరి, కొరివిపల్లి గ్రామానికి చెందిన నునావత్ లక్ష్మీ, సంగయ్య పల్లి గ్రామానికి చెందిన వేముల నర్సింలు ల ఇండ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని బాధిత కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజన సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు, భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణహాని కలగలేదని బుంగలపడ్డ చెరువులను పరిశీలించి ఇరిగేషన్ అధికారులతో కలిసి చెరువులకు పడ్డ బుంగలను మూసి వేయించడం జరిగిందని, కూలిపోయే పరిస్థితిలో ఉన్న ఇండ్లలో ఎవరు ఉండకూడదని సమాచారం అందిస్తే వారందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు, పొంగిపొర్లుతున్న చెరువుల వద్దకు వెళ్లి చాలామంది చేపలు పట్టడం జరుగుతుందని అలా పట్టడంతో ప్రాణాపాయం జరిగే అవకాశం ఉంటుందని ఎవరు కూడా చాపలు పట్టడానికి వెళ్లకూడదని ఎంపీడీవో దామోదర్ మండల ప్రజలకు సూచించారు. మాందాపూర్ గ్రామంలో ఇల్లు కోల్పోయిన బాధిత కుటుంబాలను స్థానిక గ్రామపంచాయతీలో సురక్షితంగా ఉంచడం జరిగిందని, చిన్న శంకరంపేట పంచాయతీ పరిధిలో ఇల్లు దెబ్బతిని ఇండ్లలో నివసించలేని ఐదు కుటుంబాలను ఇతర ఇళ్లలో ఉంచడం జరిగిందని పాంబండ బాలయ్య ఇంట్లోకి నీరు చేరి నిత్యవసర సరుకులు బట్టలు పూర్తిగా తడిసిపోవడంతో వారికి అధికారులు నిత్యవసర సరుకులు అందజేశారు, అధికారులు మండలంలో పర్యటించి బాధితులకు సహాయక చర్యలు చేపట్టారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులను పరామర్శించిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**ఆగష్టు 28(మన వార్త ప్రతినిధి)మెదక్ జిల్లా** రామాయంపేట పట్టణంలో గల మహిళా డిగ్రీ కళాశాలలో రెండు రోజులుగా కూరుస్తున్న అకాల వర్షానికి కళాశాల మొత్తం జలదిగ్బంధమైపోయింది, స్థానిక పోలీసులు యువకుల సహకారంతో విద్యార్థులను ఇతర హాస్టళ్లకు తరలించారు, తరలించిన విద్యార్థులను మెదక్ ఎంపీ రఘునందన్ రావు పరామర్శించి విద్యార్థులతో మాట్లాడి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు,రామాయంపేట మహిళా డిగ్రీ కళాశాలలో రెసిడెన్షియల్ విద్యార్థులందరికీ కూడా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల బిల్డింగ్ పూర్తిగా జలమయమై అక్కడ ఉండే పరిస్థితి లేక పోలీసులు రెవెన్యూ సిబ్బంది స్థానిక యువకులు అందరూ కలిసి వేరే స్కూలుకు తరలించారు, ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావు మాట్లాడుతూ కళాశాలలో ఎక్కువ శాతం మహిళ విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నందున వీరందరికీ అభినందనీయమని ఎంపీ నిధుల నుండి బోరు, మోటర్ మంజూరి చేస్తానని ఆయన అన్నారు, కళాశాలలో విద్యార్థినులు ఉపాధ్యాయులు ఎక్కువ శాతం మహిళలు ఉన్నందున సెక్యూరిటీ గది నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు మల్లేష్ గౌడ్, బిజెపి మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సిద్ధిరాములు, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, చిలకమర్రి గోవింద్, శంకర్ గౌడ్, లావణ్య, పట్టణ అధ్యక్షుడు అవినాష్ రెడ్డి, కార్తీక్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మొండివైఖరికి వ్యతిరేకంగా ఏఐకేఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న మొండి వైఖరికి వ్యతిరేకంగా రైతు సంఘం మరియు ఏఐకేఎస్ ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి దీటి లక్ష్మీపతి ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సపాట్ రవి అధ్యక్షతన లక్ష్మీదేవిపల్లి మండల రెవెన్యూ అధికారి ( ఎమ్మార్వో ) ఆఫీసుకి వెళ్లి వినతి పత్రం అందజేసినారు. రాష్ట్రంలో ఏర్పడిన ఎరువుల కొరతను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పెద్ద ఎత్తున ధర్నా చేయడం జరిగినది. కమ్యూనిస్టులకు మద్దతు తెలిపిన పార్టీ అయినా విపక్ష పార్టీ అయినా అధికారంలో ఉన్న లేకున్నా మా కమ్యూనిస్టు గొంతు ఎప్పుడు పేదల పక్షాన న్యాయం వైపే ఉంటుందని తెలియజేసుకుంటున్నాము. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉట్టి మాటలు చెప్పకుండా రైతులకు అవసరమయ్యే ఎరువులు ముఖ్యంగా యూరియా సరఫరా చేయాలని లేకుంటే రైతులు ఈ ఉద్యమాన్ని మరింత గట్టిగా కొనసాగిస్తారని రైతుల పక్షాన వారికి అండగా కమ్యూనిస్టులు కూడా గట్టిగా పోరాటం చేస్తామని ప్రభుత్వాలకు హెచ్చరించడం జరిగినది. సిపిఐ పార్టీ నాయకులు మండల డిప్యూటీ తహసీల్దారు ని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగినది. వారు సంబంధిత పై అధికారులకు ఈ సమస్యను వివరించి సమస్యను పరిష్కరించేలా వారి దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చినారు. ఈ కార్యక్రమానికి లక్ష్మీదేవిపల్లి మండల కార్యదర్శి దీటి లక్ష్మీపతి , ఏఐకేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సపాట్ రవి , మండల సహాయ కార్యదర్శులు దారా శ్రీనివాస్ నోనావత్ గోవింద్ లక్ష్మీదేవి పల్లి మండల ఇన్చార్జ్ మిర్యాల రాము మండల సిపిఐ నాయకులు దేవరగట్ల రాంబాబు , జలీల్ పాషా కుంజ రాంబాబు కోడి లింగయ్య హరికృష్ణ రాధాకృష్ణ శ్రీను రాంప్రసాద్ గోపి శివ సురేష్ రమేష్ రవి ప్రసాద్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఆటల పోటీలు...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 29 మన వార్త** : జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్‌లో ఆటల పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ప్రత్యేక బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం పొందటమే కాకుండా క్రమశిక్షణ, పట్టుదల, జట్టు భావన పెంపొందుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.విజేతలకు బహుమతులు అందజేస్తూ అధికారులు మాట్లాడుతూ.క్రీడలు కేవలం వినోదం మాత్రమే కాదు, అవి మన ఆరోగ్యానికి, వ్యక్తిత్వ వికాసానికి ఆధారం. ప్రతి ఒక్కరూ క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలి" అని సూచించారు.కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, పాల్గొన్న క్రీడాకారులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల దృష్ట్యా అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు జిల్లా ఎస్పీ



**-24/7 అందుబాటులో జిల్లా పోలీస్ యంత్రాంగం..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి):** జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రంగాన్ని అప్రమత్తం చేయాడం జరిగిందని,ప్రజలు అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటికి రాకూడదని ఎస్పీ గురువారం ఉదయం ఒక ప్రకటనలో తెలిపారు..పోలీసు యంత్రాంగం నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని,ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే,స్థానిక పోలీస్ అధికారులకు లేదా డయల్ 100కి ఫోన్ చేసి పోలీసు వారి సహాయం పొందగలరని,అధికారుల సూచనలను పాటిస్తూ పోలీసు వారికి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు..జిల్లా ప్రజలకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా పోలీస్ శాఖ పరంగా తగిన ఏర్పాట్లతో ముందస్తుగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని ప్రజలు పోలీసు వారి సూచనలు సలహాలు పాటిస్తూ సహకరించాలన్నారు.మానేరు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండలని,నర్మల ఎగువ మానేరు మత్తడి దుంకుతున్న నేపథ్యంలో ప్రజల భద్రతా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని ఎగువ మానేరు డ్యామ్ ను చూడడానికి ఎవరిని అనుమతించడం లేదని అన్నారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు,కాలువలు,నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్లకుండా తగు భద్రత చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు..జలాశయాలు,చెరువులు,వాగుల ప్రాజెక్టు ల వద్దకు మత్స్యకారులు ప్రజలు ఎవరు కూడా చేపల వేటకు వెళ్లకూడదు.రైతులు పొలాల్లో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తగా ఉండాలి,వర్షాలు పడేటప్పుడు విద్యుత్ స్తంభాలను గాని,వైర్లను గానీ చేతులతో తాకవద్దు.చెట్ల కింద,పాడైన భవనాలు కింద,శిధిలావస్థలో ఉన్న భవనాల్లో ఉండరాదు.విద్యుత్ స్థంభాలు,ట్రాన్స్ఫార్మర్స్ ముట్టుకోరాదు.స్థానిక రెవెన్యూ,ఇరిగేషన్,పంచాయతీ, విద్యుత్,వైద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎక్కడైనా రోడ్ల పై వరద ఉధృతితో రోడ్లు తెగిపోయినా,ఉధృతంగా ప్రవహిస్తున్న నదులు,సిబ్బంది అన్ని జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.వరద నీటికి చెరువులు,కుంటలు నిండి చెరువు కట్టలు తెగి పోయే ప్రమాదం ఉంటుంది.కావున ప్రజలు అప్రమత్తం గా ఉండగలరు.వాహనదారులు ప్రయాణించేటప్పుడు జాగ్రత్తగా ప్రయాణించండి.వర్షానికి రోడ్లు కొట్టుకుపోయి గుంతలు ఏర్పడి అందులో నీరు నిల్వ ఉండి ఆ గుంతలు వాహనదారులకు కనిపించక ప్రమాదానికి గురి అయ్యి ప్రాణ నష్టం జరిగే ప్రమాదం ఉంది.కావున జాగ్రత్తగా,నెమ్మదిగా చూసుకొని ప్రయాణించండి.వర్షాలకు కల్వర్టు, చిన్న చిన్న బ్రిడ్జి ల వద్ద నీరు ప్రవహిస్తున్నప్పుడు వాహనాలతో దాటడానికి సాహసం చేయరాదు అని సూచించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద అరటాకులు అన్నప్రసాదం



**గజ్వేల్ ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ వెంకటేశ్వర ఆలయం వద్ద ఏర్పాటు చేసిన భారీ గణపతి మండపంలో రెండవ రోజు గణపతి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ మాట్లాడుతూ అందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపి ఆరోగ్యమే మహాభాగ్యం అని, ప్లాస్టిక్ ప్లేట్లలో భోజనం స్వీకరిస్తే క్యాన్సర్ వస్తుందని డాక్టర్లు చెబుతున్నారని, వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద, వినాయక ఉత్సవ కమిటీ, వెంకటేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేకమైన ఏర్పాట్లలో భాగంగా స్టీల్ ప్లేట్లలో అరటాకులో అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, అలాగే ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు రాజారాం, గణపతి విగ్రహ దాత వంగమోహన్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, నాయకులు ఆదిమూలం రవి, నాగేష్,వెంకటరెడ్డి, అత్తెల్లి రవి, ఉత్తునూరి సంపత్, కొమురవెల్లి రమేష్, రవీందర్ చారి, గందే సంతోష్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలకు కూలిన ఇండ్లు. బాధితులసురక్షిత ప్రాంతానికి తరలించిన అధికారులు

**చేగుంట ఆగష్టు 28(మన వార్త ప్రతినిధి)** చేగుంట మండలంలో పలు గ్రామాలలో గత కొన్ని , రోజులుగా కురుస్తున్న వర్షాలకు కొన్ని పెంకుటిండ్లు పూరి గుడిసెలో కూలి దెబ్బతిన్నాయి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగలేదు ఎడతెరిపి లేకున్నా కురుస్తున్న వర్షాలకు ఇండ్లు దెబ్బతినడంతో ఇల్లల్లో నివసిస్తున్న ప్రజలు ఇబ్బందులు పడ్డారు మండలంలోని రాంపూర్ సొమ్ల తండా గ్రామానికి చెందిన గూగులోత్ వాలి, గూగులోత్ సదియా, ఇండ్లు పూర్తిగా కూలిపోవడం జరిగింది, బాధిత కుటుంబాలను స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయానికి కార్యదర్శి కుమార్ తరలించారు, పూర్తిగా దెబ్బతిన్నా ఇండ్ల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు కోరారు.

## ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**-నిర్మాణం చేవడుతున్న లబ్ధిదారులకు సూచించిన జిల్లా కలెక్టర్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు వేగవంతంగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం రోజు ఆలేరు మండలం శారాజిపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. లబ్ధిదారులకు ఇచ్చిన అన్ని ఇండ్ల పనులు మొదలు అయ్యాయా ఇంకా ప్రారంభించవి ఏమైనా ఉంటే త్వరగా మొదలు పెట్టమని చెప్పండి అన్నారు.గ్రామాలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించు కుంటున్న లబ్ధిదారులతో మాట్లాడారు , ఇంటి నిర్మాణానికి మేస్త్రీ కి ఎంత ఇస్తున్నారని.. అడిగితే వాలు 350 రూపాయలు స్కేర్ఫీట్ కి ఇస్తున్నామని చెప్పడంతో ఎక్కువగా తీసుకుంటున్నారని , వెంటనే మేస్త్రి తో మాట్లాడి మనం నిర్ణయించిన రేటు కే తీసుకోమని చెప్పమని ఎంపిడిఓ కి ఆదేశించారు. ఇప్పటి వరకు నిర్మాణ పనులు పూర్తి అయినంత వరకు లబ్ధిదారుల అకౌంట్ లల్లో డబ్బులు జమ అయ్యాయని అడిగారు ఏమైనా పెండింగ్ లో ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్



**-అనారోగ్యంతో వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించాలి..**

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి** వివిధ అనారోగ్య సమస్యలతో వచ్చే పేషెంట్లకు వైద్యులు మెరుగైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురు వారం రోజు ఆలేరు మండలం షారాజీపేట లోగల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఆసుపత్రి లో అటెండెన్స్ , ఓపి రిజిస్టర్లను పరిశీలించారు. నేడు ఎంత మంది పేషెంట్లు ఓపి వచ్చారని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తున్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో మలేరియా , డెంగ్యూ , టైఫాయిడ్ వంటి జ్వరాలు గుర్తిస్తే వెంటనే మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆసుపత్రికి తరలించాలన్నారు. గత నెలలో ఈ ఆసుపత్రి లో ఎన్ని నార్మల్ డెలివరీ లు జరిగాయో అడిగి తెలుసు కున్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు జరిగే చూడాలన్నారు. ఆసుపత్రి వచ్చే గర్భిణీ స్త్రీలతో వైద్యాధికారులు వారితో మాట్లాడుతూ వారి యొక్క ఆరోగ్య పరిస్థితులను ఎప్పటి కప్పుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యా అధికారులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష కుంభం అనిల్



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలో వినాయక నిమర్జన ఏర్పాట్లపై అధికారులతో కలిసి సమీక్షించారు.రెవెన్యూ , ఇరిగేషన్ , మున్సిపల్ , పంచాయితీరాజ్ , పోలీస్ , ఆర్ అండ్ బీ , ఎలక్ట్రిసిటి అధికారులు , అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ వీరా రెడ్డి , లోకల్ బాడీస్ అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు , ఆర్డీవో కృష్ణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గంలో వినాయక నిమర్జనాల ఏర్పాట్లపై ఎలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా , భక్తులకు ప్రజలకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి సమస్య లున్న వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.అనంతరం భువనగిరి పెద్ద చెరువును అధికారులతో , ఉత్సవ సమితి సభ్యులతో కలిసి పరిశీలించారు. ముఖ్యంగా యువత నిమార్జన సమయంలో తగిన జాగ్రత్త వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి తిరుప్పావడ సేవ



**-అత్యంత వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**

**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన తెలంగాణ యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో సకల ప్రాణికోటికి ఆహార కొరత లేకుండా ఉండడం కోసం స్వామి వారికి జరిపే అన్నకూటోత్సవాన్నే తిరుప్పావడ సేవ అంటారు. ప్రతి గురువారం నైవేద్య సమయంలో తిరుప్పావడ జరుగుతుంది. అప్పుడు సుమారు 450 కిలోల అన్నప్రసాదాన్ని , లడ్డు , వడ, తదితర పిండి వంటలను శ్రీవారికి నైవేద్యం చేస్తారు. ఉదయం 10:30 లకు శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. సాయంత్రం మాడవీధులలో స్వామి వారిని ఊరేగిస్తూ తిరివీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం దీప కాంతుల నడుమ ఉయ్యాలపై భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీనివాసుడు. చూసి తరించిన భక్తజనం. ఈరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రాన్ని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలియజేశారు.

## ప్రయాణికుల ప్రాణాలు పోతున్న పాలకులకు పట్టదా..!

**-ఇంకా ఎందరి ప్రాణాలు పోతి స్పందిస్తారు..!**

**-నీళ్లు పోవడానికి తక్షణం నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన ఉన్న జాతీయ రహదారిపై హై లెవెల్ బ్రిడ్జిని నిర్మాణం చేయాలి...**

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ డిమాండ్..**




**యాదాద్రి భువనగిరి జిల్లా ఆగస్టు / 28 / మన వార్త జిల్లా ప్రతినిధి** చిట్యాల నుండి భువనగిరి మీదుగా జగదెపూర్ వరకు ప్రయాణికులు , మీద వెహికల్స్ వెల్లె ప్రధాన జాతీయ రహదారి భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి , నందనం గ్రామాల మధ్యన ఉన్న బ్రిడ్జిని వెడల్పు , ఎత్తు లేకపోవడంతో వచ్చిన వరదతో ప్రయాణికుల ప్రాణాలు పోగొట్టుకుంటున్న పాలకులకు పట్టదా..? ఇంకా ఎన్ని ప్రాణాలు పోతే పాలకులు స్పందిస్తారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా నాగిరెడ్డిపల్లి నందనం గ్రామాల మధ్యన జాతీయ రహదారి పైన నీళ్లు పోవడానికి తక్షణం హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని సూచించారు. సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నందనం నాగిరెడ్డిపల్లి మధ్యన రోడ్డుపై నుంచి నీళ్లు పోతున్న ప్రాంతాన్ని సందర్శించిన అనంతరం “నిరసన “ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడుతూ గత 10 నుంచి 12 సంవత్సరాలుగా నాగిరెడ్డిపల్లి నందనం మధ్యన రోడ్డ నుండి నీళ్లు పోవడానికి ఉన్న బ్రిడ్జి సరిపోక పోవడంతో అనేకసార్లు చిన్న వర్షానికి కూడా వాహనాలు ప్రయాణికులు రోడ్డు దాటడంలో ఇబ్బందులు పడుతున్నారని , ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. భువనగిరి పట్టణం మొదలుకొని మండల పరిధిలోని 10 గ్రామాలకు పైగా చెరువులు నుండి అలుగులు పోయడంతో ఆ నీళ్లు మొత్తం కూడా ఈ జాతీయ రహదారి పైన చిన్న బ్రిడ్జి నుండి నీళ్లు అవతలి భాగం పోవడానికి లోతు వెడల్పు సరిపోక రోడ్డు పైనుండి నీళ్లు వెళ్తున్నాయని నీళ్ల లోతు ప్రయాణికులకు సరైన అవగాహన లేక నీళ్లు దాడుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. పాలకులు వర్షాలకు నీళ్లు వచ్చినప్పుడు ప్రజలు , రాజకీయ పార్టీలు ఆందోళన చేసినప్పుడు కంటి తడుపు చర్యలు తప్ప పరిష్కారం చూపడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి పలుమార్లు సిపిఎం ఆధ్వర్యంలో హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేయాలని కోరిన పట్టించుకోవడంలేదని అన్నారు. వివిధ జిల్లాలను రాష్ట్రాలను కలుపుతూ కొనసాగుతున్న ఈ జాతీయ రహదారి చాలా కీలకమైనదని , వందలాది ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ , వేలాదిమంది ప్రయాణికులు ఈ రోడ్డు వెంబడి నిత్యము రాకపోకలు కొనసాగిస్తారని ఇలాంటి రోడ్డు విషయంలో పాలకులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు. గత రెండు రోజులుగా ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యులతో పాటు జిల్లా కలెక్టర్ , జిల్లా యంత్రాంగం స్పందించి హై లెవెల్ బ్రిడ్జిని తక్షణం నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని లేకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని జహంగీర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ , జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ , భువనగిరి మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య , మండల కార్యదర్శివర్గ సభ్యులు ఏదునూరి మల్లేశం , మండల నాయకులు వడ్డబోయిన వెంకటేష్ , గునుగుంట్ల శ్రీనివాస్ , అబ్దుల్లా పురం వెంకటేష్ , కొండపురం యాదగిరి , జిట్టా అంజిరెడ్డి , ఎదునూరి వెంకటేష్ , సురుపంగా ప్రకాష్ , ఆయా గ్రామాలకు సంబంధించిన సిపిఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్త ఉండండి :మర్రి రవీందర్ రెడ్డి



**మొయినాబాద్ ఆగష్టు 28:(మన వార్త ప్రతినిధి )** భారీ వర్షాల కారణంగా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వాగులు వంకలు పోర్లే అవకాశం ఉన్నదని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి రవీందర్ రెడ్డి అన్నారు,చెట్ల కింద కానీ, కరెంటు స్తంబాలు పక్కన కానీ లోతట్టు ప్రాంతాలకు కానీ వెళ్ళకూడదని ప్రజలకు విజ్ఞప్తి చేశారు...

## తుమ్మ కృష్ణను పరామర్శించిన ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి



**గజ్వేల్ ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లి గ్రామంలో తుమ్మ కృష్ణ మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని గురువారం తుమ్మ కృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎఫ్ డీ సీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, నాయకులు మ్యాకల కనకయ్య ముదిరాజ్, లక్కాకుల నరేష్, అచ్చం గారి భాస్కర్, సంతోష్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పర్యటనను విజయవంతం చేద్దాం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28( మనవార్త ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు మాట్లాడుతూకాంగ్రెస్ పాలన అంటే సెటిల్మెంట్లు, రియల్ఎ స్టేట్, కమీషన్లురైతులు యూరియా కోసం రోడ్డెక్కిన పట్టింపు లేని ప్రభుత్వమిదిబీఆర్ఎస్ నాయకులను వేధిస్తున్న గులాబీజెండావదలట్లేదు. నాయకులే పోయారు కార్యకర్తలతో పార్టీ బలంగా ఉంది.వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేఅందరి లెక్కలు తెలుస్తాంఎన్నికల్లో అలవీ కానీ హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలయ్యాక హామీలను తుంగలో తొక్కి రైతులను, కార్మికులను, ఉద్యోగులు అన్నీ వర్గాల ప్రజలను మోసం చేసారని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధుసూధన రావు విమర్శించారు. గురువారం భద్రాద్రికొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన మాజీ జెడ్పీటీసీ, ఎంపీపీ, మండల అధ్యక్షులు, ముఖ్య నాయకుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. పదేళ్ళ కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు కన్నీళ్లు రాకుండా కాపాడుకున్నారని, అన్నీ వర్గాల ప్రజలు మెచ్చే విధంగా పరిపాలన చేసి కష్టాలను రూపుమాపారని గుర్తు చేశారు.రాబోయే ఎన్నికల్లో పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి వారి రిజర్వేషన్ ప్రకారం టిక్కెట్లు కేటాయిస్తామని ఎవరూ అధైర్యపడాల్సిన పని లేదని, కార్యకర్తలను కాదని తాము ఏమి చేయమని అంతిమ నిర్ణయం అధిష్టానందేనని ఎటువంటి పైరవీలకు చోటు లేకుండా తామంతా అభ్యర్థుల కోసం శ్రమిస్తామని భరోసానిచ్చారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసే ఆశావాహులంతా తమ బయోడేటాను పార్టీ కార్యాలయంలో ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, బానోతు హరిప్రియానాయక్, మెచ్చా వెంకటేశ్వరరావు, భద్రాచలం బీఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానె రామకృష్ణ, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ మాజీ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మండల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, సర్పంచ్లు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.మరణించిన నాయకులకు సంతాపం.బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేసి ఇటీవల అనారోగ్యంతో మరణించిన అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేటకు చెందిన తూతా నాగమణి, వైరా నియోజకవర్గంకు చెందిన జడల వెంకటేశ్వర్లు ఆత్మకు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచి వారు చేసిన కార్యక్రమాలు, ఎదురైన ఇబ్బందులను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.

## వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–తాసిల్దార్ వెంకట్ రెడ్డి...**

**జమ్మికుంట, ఆగస్టు ( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వర్షపాతం ఎక్కువగా నమోదు కావడంతో జమ్మికుంట మండల గ్రామీణ ప్రాంతాలకు చెందిన రైతులు,కార్మికులు, యువకులు బావుల వద్దకు వెళ్లేటప్పుడు తగు జాగ్రత్తలు పాటించాలని జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి కోరారు. భారీ వర్షాలకు గుడ్ మార్నింగ్ రిజర్వాయర్ స్తున్నవాళ్ల డ్యామ్ లోకి వచ్చి చేరుతుంది దీంతో ప్రాజెక్ట్ నీటిమట్టం క్రమంగా పెరుగుతుంది. వాళ్ల గేట్లు ఎత్తి నీటిని దివ్యకు వదిలే అవకాశం ఉన్నందని నీటి పారుదల శాఖ అధికారులు వెల్లడించారని తెలికారు. జమ్మికుంట మండలంలోని పలు గ్రామాలో మానేరు పరివాహక ప్రాంతం ఉన్నందువలన వరద నీరు ఎక్కువగా వస్తుందని సూచించారు. ఈ వర్షాలు ఇంకా మూడు రోజులు వుంటాయని వాతావరణ శాఖ తెలిపిందని పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతంలో రైతులు తగు జాగ్రత్తలు పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పశువుల కాపరులు, గొర్ల కాపరులు నీటిమట్టన్ని అవగాహన చేసుకుని వారు ఆయా ప్రాంతాల్లో సంచరించాలని, మత్స్యకారులు చెరువులో చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. ముఖ్యంగా కరెంటు స్తంభాల వద్ద కూడా వాహనాలు నిలుపరాదని, స్తంభాలను తాకరాదని తెలిపారు. పాత గృహాలు, గుణ పెంకుటిల్లు వర్షాలకు నాని కూలిపోయే ప్రమాదాలు వున్నాయని, వర్షాలు కురిసే సమయంలో అలాంటి గృహాలలో ప్రజలు ఉండకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ప్రభుత్వ వైద్యులు అందుబాటులో ఉండాలని కోరారు. భారీ వర్షాలకు మనుషులు, జంతువులు, రోడ్లు ,చెరువులు, వాగులు వంకలు మరి యే ఇతర నష్టములు జరిగినను కలెక్టర్ కార్యాలయం, కరీంనగర్ నందు కంట్రోల్ రూమ్ కు వాట్సాప్, ఫోన్ ద్వార కానీ,తహసిల్దార్ కార్యాలయానికి గాని సమాచారము ఇవ్వలని తెలిపారు.

## గుడికి బోరు నిధులు సాంక్షన్ చేయాలని బండి సంజయ్ కి వినతి



**ఇల్లంతకుంట,ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలోని ఎర్నాన్ పల్లెలో బీరప్ప గుడికి బోరు సాంక్షన్ చేయాలని కోరుతూ కురుమ సంఘ సభ్యులు గురువారం కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కరీంనగర్ బీజేపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మండల బీజేపీ అధ్యక్షుడు భూమల్ల అనిల్ కుమార్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయగా,వెంటనే స్పందించిన బండి సంజయ్ త్వరలోనే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కురుమ సంఘ సభ్యులు మంత్రి బండి సంజయ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కురుమ సంఘం అధ్యక్షుడు చుక్క రమేష్,తౌత్తుల ఎల్లయ్య,తౌత్తుల కనకయ్య, తౌత్తుల బాలయ్య,చుక్క బీరయ్య,చుక్క ఎల్లయ్య,బొల్లం రవి తదితరులు పాల్గొన్నారు.

## 58 డివిజన్ లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాయిని

**–57 వ డివిజన్ గోకుల నగర్ ప్రాంతంలో కమిషనర్ తో కలిసి పరిశీలన..**

**హనుమకొండ ఆగస్టు28(మనవార్త ప్రతినిధి):** వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ గురువారం 58 వ డివిజన్ పరిధిలోని స్నేహ నగర్ లో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం శంకుస్థాపన చేసారు. గడిచిన కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నగరంలో అత్యవసర ప్రాంతాలకు గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలు,నివారణ చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే నాయిని పేర్కొన్నారు. ఏ బీ సీ లుగా పనులను గుర్తించి ఒక్కటిగా చేస్తున్నామని తెలిపారు. వర్షాలలో సైతం నగరంలో ఒకటి రెండు ప్రాంతాలలో తప్ప ఎటువంటి ఇబ్బందులు లేవని ప్రతి కార్యక్రమంలో ప్రజల సహకారం వలనే సాధ్యమైందని అన్నారు. నిన్నటి నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా లోతట్టు ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ మేరకు 57 వ డివిజన్ గోకుల్ నగర్ ప్రాంతంలో నగర కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలసి ప్రాంతాలను పరిశీలించారు. వరద ప్రవాహానికి అడ్డుగా ఉండే ప్రాంతాలకు గుర్తించి పరిష్కార మార్గాలను చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి కొత్తగూడెం సిఐటియు అంగన్వాడీ కమిటీ ఎన్నిక



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి )** కొత్తగూడెం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సిఐటియు యూనియన్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కమిటీకి అధ్యక్షురాలిగా శైలజ కార్యదర్శిగా కళావతి కోశాధికారిగా రత్నకుమారి ఎన్నికయ్యారు వీరితోపాటు మరో 9 మంది కూడా ఏకగ్రీవంగా ఎంపికయ్యారు నూతన కమిటీ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడి టీచర్స్ హెల్పర్స్ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని తెలిపారు.

## 31వ తేదీలోగా వసతులు సమకూర్చాలి



**–హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీష్..**

**హనుమకొండ ఆగస్టు 28(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ తాత్కాలిక ప్రారంభానికి అవసరమైన సదుపాయాలను గురువారం కలెక్టర్ స్నేహ శబరీష్ క్షేత్ర స్థాయిలో పర్యటించి వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియం ఆవరణలో ఉన్న హాస్టల్ భవనాలు, అవుట్ డోర్,క్రీడా మైదానాలను పరిశీలించి వాటిలో చేపట్టాల్సిన మరమ్మత్తులు,కల్పించాల్సిన సదుపాయాలను విద్యార్థులకు క్రీడా సదుపాయాలు ఈనెల 31వ తేదీలోగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ అశోక్ కుమార్ ను ప్రస్తుతం ఏర్పాటు చేసిన మౌలిక వసతుల గురించి చర్చించారు. అలాగే జేఎన్ఎస్ స్టేడియం ఆవరణలో విద్యార్థులకు హాస్టల్ వసతిలో ఉండాల్సిన సదుపాయల కల్పనకు,ఇండోర్, అవుట్ డోర్ క్రీడా సదుపాయాలు, పరికరాల ఏర్పాటుకు,అవసరమైన మరమ్మత్తులకు వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఇ.ఇ. ఆర్అండ్ బీ సురేష్,నరేందర్ రెడ్డి, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు



**వరంగల్ ఆగస్టు28(మనవార్త ప్రతినిధి):** ఖిలా వరంగల్ మండలం జక్కలొద్ది లోని మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల,కళాశాలను వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదతో కలసి గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య భవనంలోని డార్మెంటరీ,భోజనశాల,తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల యోగక్షేమాలు,వారికి కావలసిన అవసరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి భవిష్యత్ లక్ష్యాలు,ఆశయాలను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు బోధన విధానంపై వివరాలు తీసుకుని,పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు,ఆహారం నాణ్యత, పరిశుభ్రత,వసతి గదుల పరిస్థితిని ఎంపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. కిచెన్ లోని కూరగాయలు,బియ్యం,పప్పులు,ఇతర సామగ్రిని పరిశీలించారు. ఎట్టి పరిస్థితుల్లో మెనూ ప్రకారం వంటలు చేయాలన్నారు. నాణ్యత విషయంలో రాజీ పడవద్దని ఎంపీ సూచించారు. వంట విషయంలో ఎలాంటి పొరపాట్లు చేయవద్దని సిబ్బందిని హెచ్చరించారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థుల వివిధ సబ్జెక్టుల పఠన సామర్థ్యాన్ని పరిశీలించారు. విద్యార్థులు ఇచ్చిన సమాధానాలు, వారి ప్రతిభను అభినందించిన ఎంపీ డాక్టర్ కావ్య,వారికి నిరంతర సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థులు మరింత కృషి చేసి రాష్ట్రానికి,దేశానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు సమయానికి అందేలా చూడాలని అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## పోలింగ్ కేంద్రాలు ఓటర్ లిస్ట్ పై అభ్యంతరాలు ఉంటే తెలపండి



**–ఎంపీడీవో దామోదర్..**

**చిన్న శంకరం పేట ఆగస్టు 28(మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం తో పాటు మండలంలోని 31 పంచాయతీ కార్యాలయం వద్ద ఎన్నికలకు సంబంధించిన ఓటర్ లిస్ట్ లతోపాటు పోలింగ్ కేంద్రాల వివరాలను అతికించడం జరిగిందని ఎంపీడీవో దామోదర్ తెలిపారు, గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని నోటీసు బోర్డుపై ఓటర్ లిస్టు పోలింగ్ కేంద్రాల వివరాలను అతికించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 31 గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ఓటర్ లిస్ట్ ల తోపాటు పోలింగ్ కేంద్రాలు వివరాలను అందించడం జరిగిందని నేటి నుండి ఈ నెల 30వ తేదీ వరకు ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అభ్యంతరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోయి తుది జాబితా తయారు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**–జిల్లా ఆసుపత్రి సూపర్ఇండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ...**

**గజ్వేల్ ఆగస్టు 28 మన వార్త ప్రతినిధి**

వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రబలే అవాకాశాలున్నాయని, గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో సరైన వైద్యం చేయడానికి పూర్తి స్థాయిలో వైద్యులు, మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రజలు సకాలంలో ఉపయోగించుకొని ఆరోగ్యమైన జీవితం కొనసాగించుకోవాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ అన్నపూర్ణ సూచించారు. గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఏర్పటు చేసినా మీడియా సమావేశంలో సూపరింటెండెంట్ అన్నపూర్ణ మాట్లాడుతూ సీజనల్ జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,ఎక్కువ రోజులు జ్వరంతో భాదపడితే వెంటనే జిల్లా ఆసుపత్రిలో వైద్యుల సూచన మేరకు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి వ్యాధులను నిర్లక్ష్యం చేయొద్దని, ఆయా వ్యాధులకు జిల్లా ఆసుపత్రిలో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. విషజ్వరాలతో అడ్మిట్ అయిన రోగులు డ్యూటీ డాక్టర్ ల పట్ల గాని, ఏవైనా ఇతరత్రా ఇబ్బందులు ఉంటే తనను సంప్రదించాలని, ప్రతివ్యక్తి వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసర ప్రాంతాలను పరిశుభ్ర పరుచుకునే బాధ్యత ప్రతిఒక్కరి పై ఉందని సూచించారు. ఈ కార్యక్రమం లో ఆర్ ఏం ఓ డాక్టర్ రాము,ప్రణతి,జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు కురిసి పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్



**–గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి..**

**గజ్వేల్ ఆగస్ట్ 28, మన వార్త**

గజ్వేల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో బి అర్ ఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మీడియా సమావేశం ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం లో భారీ వర్షాలు పడుతున్న ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉంది భారీ వర్షాలకు రైతులకు నష్టం జరుగుతుంటే ప్రభుత్వం పట్టించుకోవడం లేదు వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లిన రైతులకు ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి భారీ వర్షాలు కురిసి చెరువులు , కుంటలు మత్తడి దుంకి, చెరువులకు గండ్లు పడుతుంటే అధికారులు పట్టించుకోవడం లేదు వర్షాల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూనందున బి అర్ ఎస్ పార్టీ రంగం లో దిగడం జరుగుతుంది కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వ సమర్థ విధానాల వలన రైతులకు సకాలంలో అందకపోవడం వలన యూరియా వేయకపోవడం వలన,భారీ వర్షాల వలన చెరువులకు గండ్లు పడటం వలన వరి పంటలు పత్తి , మొక్కజొన్న పంట నష్టం వేల ఎకరాలలో జరిగింది వెంటనే ప్రభుత్వం పంట నష్టపోయిన రైతులకు ప్రతి ఎకరానికి 25వేల రూపాయలు నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్.

## ఆదర్శ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు



**గజ్వేల్ ఆగస్ట్ 28, మన వార్త ప్రతినిధి**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం అహ్మదిపుర్ గ్రామంలోని ఆదర్శ కాలనీలో ఆదర్శ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ గణపతిని ఏర్పాటు చేశారు బుధవారం గణపతి మండపంలో స్వామివారిని పూజ అనంతరం దర్శించుకున్న యూత్ అసోసియేషన్ సభ్యులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ గణపతి నవరాత్రి ఉత్సవాల శుభాకాంక్షలు తెలిపి గత కొన్ని సంవత్సరాల నుండి ఆదర్శ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రులు నిర్వహిస్తున్నారు ఈ సంవత్సరం కూడా ఆ విఘ్నరాజు ఆశీస్సులు అందరికి కలుగాలని సభ్యులందరూ కార్యోన్ముక్తులు అయ్యి ఆ దేవదేవుని ఘనంగా బాజా బజంత్రీలతో డప్పు చప్పుళ్ళతో వేద మంత్రోచ్చారణ లతో దేవుణ్ణి ప్రతిష్టించడం జరిగింది ఈ నవరాత్రులు భక్తి శ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు అన్నదానం భజన కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుందని సభ్యులు తెలిపారు.

## ఇల్లంతకుంటలో కుండపోత వర్షం-గాలిపల్లి ఎస్సీ కాలనీ జలమయం



**–ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న అధికారులు...**

**ఇల్లంతకుంట,ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి):**

ఇల్లంతకుంట మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలు తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. ముఖ్యంగా గాలిపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీ పూర్తిగా నీటమునిగిపోవడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ సమాచారం తెలుసుకున్న తహసీల్దార్ ఎస్.ఏ.ఫారూఖ్,ఎంపీవో శ్రీనివాస్,సీఐ మొగిలి,ఎస్సై సిరిసిల్ల అశోక్,ఏ ఎస్ ఐ,తదితర శాఖల అధికారులు బుధవారం రాత్రి వెంటనే అక్కడికి చేరుకొని పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. నీటిమునిగిన ప్రాంతాల నుండి కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలిస్తూ రెవెన్యూ,పోలీస్,గ్రామ పంచాయతీ సిబ్బంది హై అలర్ట్‌లో పనిచేస్తున్నారు. కాలనీవాసులను గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలోకి తరలించారు. అధికారులు ప్రజలకు నీటిమీదుగా ప్రయాణించవద్దని హెచ్చరికలు జారీ చేశారు. వర్షాలు కొనసాగుతుండటంతో వరద ఉధృతి మరింత పెరిగే అవకాశముందని అధికారులు అప్రమత్తంగా ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**జహీరాబాద్, ఆగస్టు 28 (మన వార్త):** రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు జహీరాబాద్ గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యం కాశీనాథ్ ఓ ప్రకటనలో తెలిపారు. జహీరాబాద్ మండల పరిధి హుగ్గెల్లి గ్రామ శివారు మహీంద్రా ప్యారడైజ్ హోటల్ కు కొంత దూరంలో, జాతీయ రహదారి 65 పై బుధవారం రాత్రి అందాజ 10:30 గంటల కు గుర్తు తెలియన వాహనం ఢీ కొనడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. మృతుడు 50 నుండి 55 సంవత్సరాల మధ్య ఉండొచ్చని, మృతదేహాన్ని జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో భద్ర పరిచి, మహీంద్రా ప్యారడైజ్ హోటల్ మేనేజర్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, మృతుడిని గుర్తు పట్టిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.

## గాణపతి మండపాలకు క్యారమ్ బోర్డుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి




**హనుమకొండ ఆగస్టు 28(మనవార్త ప్రతినిధి):** టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో గణపతి నవ రాత్రి ఉత్సవాల సందర్భంగా గురువారం బాలసముద్రం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా డివిజన్ కు రెండు చొప్పున గణపతి మండపాలకు క్యారమ్ బోర్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఈ.వి.శ్రీనివాస్ రావు,సోషల్ మీడియా నాయకులు రోషన్ గైక్వాడ్ తదితరులు పాల్గొనారు.

## నోటీసు బోర్డులో ఓటరు జాబితా ఎంపీడీఓ సంధ్య



**మొయినాబాద్ ఆగష్టు 28:(మన వార్త ప్రతినిది )** మొయినాబాద్ లో గ్రామ పంచాయితీలలో వార్డుల వారీగా పోలింగ్ స్టేషన్ల తయారీకి సంబంధించిన ఓటరు జాబితా విడుదల చేశారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు మండల పరిషత్ కార్యాలయంలో నోటీసు బోర్డులో ఉంచామన్నారు ఎంపీడీఓ సంధ్య మాట్లాడుతూ ఓటరు తుది జాబితా వివరాలను వచ్చే నెల 2వ తేదీ వరకు పూర్తి చెయ్యాల్సిందిగా ఉన్నంతధికారులు ఆదేశాలు జరిచేశారు అని పేర్కొన్నారు.

## జమ్మికుంట పట్టణానికి చెందిన వేద పండితులకు అరుదైన గుర్తింపు



**-ముఖ్యమంత్రి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన బ్రహ్మ శ్రీ మండలేముల కపర్ది శర్మ...**

**హైదరాబాద్, ఆగస్టు 28 (మనవార్త)** జమ్మికుంట పట్టణానికి చెందిన వేద పండితులు బ్రహ్మ శ్రీ మండలేముల కపర్ది శర్మకు రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు అందుకున్నారు. వేద పండితులు కపర్ది శర్మ చిన్నప్పటినుండి వారి తండ్రి వేద పాండిత్యం చూస్తూ, ఆదర్శంగా తీసుకొని కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతో గురువుల ఆధ్వర్యంలో నేర్చుకొని స్థానికంగా తనదంటూ ప్రత్యేకముద్ర వేసుకున్నారని స్థానికులు గుర్తు చేసుకున్నారు. ఈ వినాయక చవితి సందర్భంగా తెలంగాణా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో జమ్మికుంటకు వేద పండితులు బ్రహ్మశ్రీ మండలేముల కపర్ది శర్మ విఘ్నేశుడికి పూజలు నిర్వహించడంతో స్థానిక ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.వివరాల్లోకి వెళితే జూబ్లీహిల్స్ ని ముఖ్యమంత్రి నివాసంలో కుటుంబసభ్యులతో కలిసి తెలంగాణ ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు నివేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు పూజలు చేశారు. ఈ పూజా కార్యక్రమంలో జమ్మికుంట వేద పండితులకు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.

## భారీ వర్షాల్లో సమాచారం పంచే ముందు నిర్ధారణ తప్పనిసరి




**-ఎస్సై సిరిసిల్ల అశోక్ సూచన..**

**ఇల్లంతకుంట,ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి):** సిరిసిల్లలో భారీ వర్షాల కారణంగా,గురువారం ఇల్లంతకుంట మండల స్థానిక ఎస్సై సిరిసిల్ల అశోక్ మండల ప్రజలకు హెచ్చరించారు.సోషల్ మీడియాలో ఏ సమాచారం అయినా పంచే ముందు,అది అధికారికంగా సరిచూసినదే అని ఖచ్చితంగా నిర్ధారించుకోవాలి.గత వరదలకు సంబంధించిన పాత వీడియోలు ఇప్పుడు వాట్సాప్ మరియు సోషల్ మీడియా గ్రూప్‌లలో వైరల్ అవుతున్నాయి.తప్పుడు వార్తలు,ఫేక్ వీడియోలు షేర్ చెయ్యొద్దు.ఈ ఫేక్ వీడియోల వల్ల ప్రజల భయాన్ని పెంచొద్దు అని ఎస్సై స్పష్టంగా సూచించారు.వాటిని నమ్మకూడదని కూడా అన్నారు.అలాగే ఎస్సై మాట్లాడుతూ భారీ వర్షాల కారణాల వలన మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,చెరువులు కుంటల దగ్గరికి పిల్లలను వెళ్ళనివ్వకుండా దృష్టి సారించాలని గ్రామాలలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని సూచించారు.

## మృతిని కుటుంబానికి మేఘన్న చేయూత



**పెబ్బేరు.ఆగస్టు 28 (మన వార్త ప్రతినిధి)** పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన పింజరి చాంద్ బాషా(60) అనారోగ్యంతో మృతి చెందారు ఈ విషయాన్ని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,కావలి గోవింద్ వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా స్పందించి 5000రూపాయలు మృతుని కుటుంబ సభ్యులకు పంపారు ఎమ్మెల్యే ఆదేశాలమేరకు ఆర్థిక సహాయాన్ని శాఖాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు,న్యాయవాది, కావలి గోవింద్ కార్యకర్తలు,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు జక్కుల శ్రీనివాసులు,ఉప్పరి కృష్ణయ్య,గొల్ల రామకృష్ణ, పుట్ట ఉషన్,గువ్వల మాసన్న,కంకలి కేశవులు,జక్కుల ఆంజనేయులు,మిషన్ వెంకటయ్య,కాంగ్రెస్ కార్యకర్తల సమక్షంలో 5వేల రూపాయలను కుటుంబాల సభ్యులకు అందజేశారు.

# ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి



**-భారీ వర్షాలు నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి..**
**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం..**
**-మానేరు జలాలకు కలెక్టర్, ఎమ్మెల్యే పూజలు..**


**బోయినపల్లి, ఆగస్టు - 28 ( మన వార్త ప్రతినిధి)** రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో ప్రాణం ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తుగా అన్ని చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తెలిపారు.బోయినపల్లి మండలంలోని మధ్య మానేరు రిజర్వాయర్ వద్ద మానేరు జలాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు వద్దకు చేరుకొని ఇన్ ఫ్లో, అవుట్ ఫ్లో రా తీశారు. ప్రస్తుతం ప్రాజెక్టులో నీటిమట్టం ఎంత ఉందో నీటిపారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాజెక్టులోకి సిరిసిల్ల మానేరు వాగు, వేములవాడ మూలవాగు నుంచి, ఎస్ఆర్ఎస్పీ, వరద కాలువ నుంచి వరద ప్రవాహం వస్తుంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటి మట్టం 27. 5టీఎంసీలు కాగా, 21.5 టీఎంసీలు నీరు ఉందని, 75 వేల క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వస్తుందని, ఔట్ ఫ్లో 57 వేల క్యూసెక్కులు ఉందని అధికారులు కలెక్టర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. నీటి మట్టాన్ని పరిశీలిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రాజెక్టు నుంచి నీటి విడుదల చేసిన చేస్తున్న సమయంలో ప్రజలను రైతులను అప్రమత్తంగా ఉండేలా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని ఆదేశించారు. ఎగువ మానేరు ప్రాజెక్టు వద్ద చిక్కుకుపోయిన రైతులను సీఎం రేవంత్ రెడ్డి సూచన మేరకు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ హెలికాప్టర్ ద్వారా క్షేమంగా గమ్యం చేర్చారని వివరించారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే దగ్గరుండి ముమ్మర చర్యలు చేపట్టారని పేర్కొన్నారు ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు.కార్యక్రమంలో నీటి పారుదల శాఖ ఈ ఈ కిషోర్, డీఈలు శ్రీనివాస్, అంజయ్య, ఇంచార్జ్ తహసిల్దార్ భూపేష్ ఎంపీడీవో జయశిలా సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యెన్కెపల్లి మాజీ వార్డు సభ్యులు సుభాష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు




**మొయినాబాద్ ఆగష్టు 28:(మన వార్త ప్రతినిధి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి వార్డులో వినాయక చవితి సందర్భంగా బుధవారం సాయంత్రం సుభాష్ ముదిరాజ్,ఆధ్వర్యంలో గణనాధునికి ఘనంగా భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు తొలి పూజను అందుకునే వినాయకుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని యెన్కెపల్లి మాజీ వార్డు సభ్యులు కావలి సుభాష్ ముదిరాజ్ అన్నారు, గత ఏడాది హెూరా హెూరీగా గణపతి వేలంపాటలో పాల్గొని వినాయకుని లడ్డును 7 లక్షల 71, వేలకి దక్కించుకున్నమ్మన్నారు. యెన్కెపల్లి గణపతి లడ్డు ఆల్ టైం రికార్డ్ ధరలో పలుకుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సగం రమేష్, దామోదర్ రెడ్డి, డాక్టర్ అల్లం రాము చందర్ గౌడ్,అల్లం వెంకటేష్ గౌడ్, రాము చందర్ రెడ్డి, అల్లం సత్యనారాయణ గౌడ్, కుమ్మరి రాము, పెండ్యాల శ్రీనివాస్, నడి కుడ విగ్నేష్,యాదగిరి యాదవ్, ముదిగొండ ప్రభాకర్ యాదవ్, ప్రవీణ్ రెడ్డి, తలారి బిక్షపతి, జల్లెల్ల శివ యాదవ్, సునీల్,అరుణ్ ముదిరాజ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్వాల్ సర్కిల్‌లో అక్రమ భవనాల నిర్మాణాలు- ప్రజల ఆందోళన



-ఇరుకు సందులలోనే భారీ భవంతులు...
-ప్లాన్ కంటే అదనంగా అంతస్తుల నిర్మాణం...
-కనీస సెట్ బ్యాక్ పాటించని భవన యజమానులు...
-అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు...

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, ఆగస్టు 28 మన వార్త :** అల్వాల్ సర్కిల్ పరిధిలో అక్రమ భవనాల నిర్మాణాలు విస్తృత స్థాయిలో పెరిగిపోతూ స్థానిక ప్రజల్లో తీవ్ర ఆందోళన రేకెత్తిస్తున్నాయి. పట్టణ ప్రణాళికా నిబంధనలు పక్కన పెట్టి ఇరుకు సందులలోనే భారీ భవంతులు నిర్మించడం, అనుమతి కంటే అదనంగా అంతస్తులు కట్టడం, కనీస సెట్‌బ్యాక్ ఇవ్వకపోవడం ఇప్పుడు సాధారణ విషయమైపోయింది.అధికారుల నిర్లక్ష్యం %-% స్థానికుల విమర్శలు ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు సీరియస్‌గా స్పందించకపోవడం, భవన యజమానులు అనుమతి పొందిన స్థాయికి మించి నిర్మాణాలు కొనసాగించడం వల్ల ఈ అక్రమాలు పెరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. గ్రౌండ్ ప్లస్ టూ (G+2) అనుమతి పొందిన భవనాలు వాస్తవానికి గ్రౌండ్ ప్లస్ ఫోర్ (G+4) లేదా అంతకంటే ఎక్కువ అంతస్తులుగా మారిపోతున్నాయని వారు తెలిపారు.అక్రమ నిర్మాణాలకు కేంద్ర



బిందువులైన డివిజన్లు అల్వాల్ సర్కిల్ పరిధిలోని 133, 134, 135 డివిజన్లు అక్రమ నిర్మాణాలకు కేంద్ర బిందువులుగా మారాయి. రోడ్లపై ఇసుక, కంకర, ఇటుకలు పేరుకుపోవడంతో పాటు నాగిరెడ్డి కాలనీ, అల్వాల్ డివిజన్, మచ్చబొల్లారం, వెంకటాపురం డివిజన్, పంచశీల, అల్వాల్ హిల్స్, ప్రాంతాలు పెద్ద ఎత్తున ప్రభావితమవుతున్నాయి.ఇరుకు గల్లీల్లో బహుళ అంతస్తుల భవనాలు పెరగడంతో వాహన రాకపోకలు అస్తవ్యస్తమవుతున్నాయి. భవిష్యత్తులో డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు, ప్రజా సదుపాయాలు తీవ్రంగా దెబ్బతింటాయని నివాసులు హెచ్చరిస్తున్నారు.ప్రజా భద్రతకు ముప్పు అగ్ని ప్రమాదాలు లేదా అత్యవసర పరిస్థితుల్లో ఫైర్ సర్వీస్ వాహనాలు లోనికి రాలేకపోవడం, డ్రైనేజీలు పాడైపోవడం, రోడ్లపై రద్దీ పెరగడం వంటి సమస్యలు తప్పవని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి నష్టం, ప్రజలకు ప్రమాదం %-% రెండూ జరుగుతున్నాయి. అధికారులు తక్షణం స్పందించాలి స్పష్టం చేశారు.ప్రజల డిమాండ్లు స్థానికులు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ.క్రమం తప్పని తనిఖీలు సెట్‌బ్యాక్ పాటించని భవనాలపై కఠిన చర్యలు అనుమతి మించి నిర్మించిన అంతస్తుల కూల్చివేత అక్రమ నిర్మాణ యజమానులపై భారీ జరిమానాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ అభివృద్ధి నిబంధనలను పక్కన పెట్టి జరుగుతున్న ఈ అక్రమాలను అరికట్టకపోతే, భవిష్యత్తులో అల్వాల్ సర్కిల్‌లో రోడ్లు, డ్రైనేజీలు, ప్రజా సదుపాయాలు పూర్తిగా దెబ్బతిని, నివాసుల జీవన ప్రమాణాలు దారుణంగా పడిపోతాయని స్థానికులు హెచ్చరిస్తున్నారు.




# పండ్లు తిన్న వెంటనే నీళ్లు తాగుతున్నారా..?



సీజన్స్ బట్టి రకరకాల పండ్లు మార్కెట్లో లభిస్తాయి. విటమిన్లు, కాల్షియం, ఐరన్, పొటాషియం వంటి అనేక పోషకాలను పండ్లు మన శరీరానికి అందిస్తాయి. అయితే, పండ్లు తిన్న తర్వాత చాలా మంది చేసే ఒక సాధారణ పొరపాటు పండ్లను తిన్న వెంటనే నీరు తాగడం. ఇది ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. జీర్ణ సమస్యలు: పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అజీర్ణం, ఆమ్లత్వం, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు తలెత్తుతాయి. దీన్ని వల్ల శరీరం పండ్ల నుండి పోషకాలను సరిగ్గా గ్రహించకపోవడంతో పూర్తి ప్రయోజనాలు అందవు. ముఖ్యంగా పుల్లని పండ్ల విషయంలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. పండ్లు తిన్న తర్వాత నీరు తాగడం వల్ల శరీరంలో నీటి శాతం పెరుగుతుంది. దీనివల్ల శరీర pH స్థాయిలు తగ్గుతాయి. కొన్ని పండ్లలో నీటి శాతం ఎక్కువగా ఉ ంటుంది. అటువంటి పండ్లను తిన్న తర్వాత నీరు తాగితే, నీటి శాతం మరింత పెరిగి కొందరిలో వాంతులు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. రక్తంలో చక్కెర పెరగడం : పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం వల్ల జీర్ణక్రియ మందగించి శరీరంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. ఇది మధుమేహం ఉన్నవారికి లేదా మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు పండ్లు తిన్న వెంటనే నీరు తాగకూడదు. జలుబు, దగ్గు సమస్యలు: పండ్లను తిన్న వెంటనే నీళ్లు తాగితే శరీరంలో కఫం పెరుగుతుంది. దీనివల్ల దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. ఈ విషయాన్ని మన పెద్దలు కూడా తరచుగా చెబుతూ ఉంటారు. కాబట్టి, పండ్లను భోజనానికి అరగంట ముందు లేదా అరగంట తర్వాత తినడం ఉత్తమం, అంతేకాకుండా పండ్లు తిన్న వెంటనే నీరు తాగడం మానుకోవాలి.

# తగ్గనున్న కేబుల్ టీవీ ధరలు..

## కేంద్రం కీలక నిర్ణయం..!



ప్రధాని మోదీ జీఎస్టీలో కీలక మార్పులు తీసుకొస్తున్నట్లు ఎప్పుడైతో చెప్పారో అప్పటి నుంచి ఏ వస్తువుల ధరలు తగ్గుతాయనేదానిపై తీవ్ర చర్చలు నడుస్తున్నాయి. దీనికి సంబంధించి సెప్టెంబర్ 3న జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ఈ క్రమంలో దేశంలో కేబుల్ టీవీ కస్టమర్లు త్వరలో గుడ్ న్యూస్ వినే అవకాశం ఉంది. ప్రస్తుతం కేబుల్ టీవీ సేవలపై ఉన్న 18శాతం జీఎస్టీని 5శాతానికి తగ్గించాలని కేబుల్ పరిశ్రమ వర్గాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ డిమాండ్‌కు ఆమోదం లభిస్తే దేశవ్యాప్తంగా నెలవారీ టీవీ బిల్లులు గణనీయంగా తగ్గుతాయి. ఆల్ ఇండియా డిజిటల్ కేబుల్ ఫెడరేషన్ పేరుతో కేబుల్ ఆపరేటర్ల అతిపెద్ద సంస్థ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్ళింది. కేబుల్ టీవీ పరిశ్రమలో పది లక్షల మందికి పైగా ప్రత్యక్షంగా ఉపాధి పొందుతున్నారని, అయితే ప్రస్తుతం ఈ రంగం ఆర్థిక సంక్షోభంలో ఉందని ఫెడరేషన్ తెలిపింది. ఈ అంశానికి సంబంధించి కేంద్రానికి కేబుల్ ఫెడరేషన్ ఓ లేఖ రాసింది. అధిక జీఎస్టీ, శాటిలైట్ ఛానెల్‌ల ధరల పెరుగుదల, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల నుంచి వస్తున్న తీవ్ర పోటీ వంటి కారణాల వల్ల కేబుల్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లేఖలో వివరించారు. ఈ కష్టాలను అధిగమించాలంటే, జీఎస్టీ రేటును తగ్గించడం అత్యవసరమని నొక్కి చెప్పారు. జీఎస్టీ 18శాతం నుంచి 5శాతానికి తగ్గితే, వినియోగదారుల నెలవారీ బిల్లులపై పన్ను భారం తగ్గుతుంది. దీని వల్ల వారికి ఆర్థికంగా ఊరట లభిస్తుంది. ఈ పన్ను తగ్గింపు వల్ల కేబుల్ ఆపరేటర్లకు ఆర్థిక బలం చేకూరుతుంది. ముఖ్యంగా చిన్న తరహా వ్యాపారాలైన మల్టిపుల్ సిస్టమ్ ఆపరేటర్లు, స్థానిక ఆపరేటర్లు తమ వ్యాపారాలను మెరుగ్గా నిర్వహించగలుగుతారు. అంతేకాకుండా బ్రాడ్‌బ్యాండ్,డిజిటల్ సేవల విస్తరణలో పెట్టుబడి పెట్టేందుకు వారికి అవకాశం లభిస్తుంది. ఇది ప్రభుత్వ 'డిజిటల్ ఇండియా' మిషన్‌కు కూడా తోడ్పడుతుంది. ప్రస్తుతం సబ్సిడీలు లేదా పన్ను మినహాయింపులతో తక్కువ ధరలకు సేవలు అందిస్తున్న డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లతో కేబుల్ టీవీ పరిశ్రమ పోటీ పడటానికి ఈ నిర్ణయం సహాయపడుతుంది.


# ఏడుగురి ప్రాణాలను కాపాడిన కలెక్టర్,ఎస్పీ...



**-బండి సంజయ్ ప్రత్యేక అభినందనలు..**

**రాజన్న సిరిసిల్ల జిల్లా,ఆగస్టు 28 (మనవార్త ప్రతినిధి):** గంభీరావుపేట మండలం నర్మాల వద్ద ఎగువ మానేరు ప్రాజెక్టులో చిక్కుకున్న ఏడుగురిని అధికారులు సురక్షితంగా తరలించారు..ప్రాజెక్టు అవతల పశువులు మేస్తూ చిక్కుకుపోయిన జంగం స్వామి,పిట్ల స్వామి,పిట్ల మహేష్,పిట్ల నర్సింలు,ధ్యానబోయిన స్వామి,బిసే ప్రదీప్,బిసే ఛాయాలకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి.గితే ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆహారం,సహాయం అందించారు.అనంతరం ఆర్మీ హెలికాప్టర్ల సాయంతో వారిని క్షేమంగా గమ్యం చేర్చారు..ఈ ఆపరేషన్ మొత్తాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్,మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నిరంతరం పర్యవేక్షించారు.బాధితులను క్షేమంగా రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు ఇచ్చారు..బుధవారం మధ్యాహ్నం నుంచి అర్ధరాత్రి వరకు కలెక్టర్,ఎస్పీ అక్కడే ఉండి మార్గనిర్దేశం చేశారు.లింగన్నపేట వద్ద వాగులో చిక్కుకున్న ప్రవీణ్‌ను కూడా సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు.గురువారం ఉదయమే మళ్లీ ఎగువ మానేరు వద్దకు చేరుకొని నీటి మట్టం,పరిస్థితిని పరిశీలించారు.ఏడుగురు సురక్షితంగా చేరుకోవడంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ మహేష్ బి.గితే కృషిని బహుముఖంగా కొనియాడుతూ,వారిని "గ్రేట్ ఆఫీసర్స్" అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రత్యేకంగా అభినందించారు.ఆపదలో అండగా నిలుస్తున్న నాయకులకు, అధికారులకు స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.


# జామ ఆకులు తింటే..



జామ పండు ఎంత రుచికరంగా ఉంటుందో.. దాని ఆకులు కూడా అంతే ఆరోగ్యకరమని నిపుణులు చెబుతున్నారు. జామ ఆకుల్లో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, లైకోపీన్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాల కారణంగా జామ ఆకు రసం ప్రతిరోజూ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. అజీర్ణంతో బాధపడేవారికి జామ ఆకు రసం ఒక దివ్యౌషధంలా పనిచేస్తుంది. ఇందులో ఉ ండే ఫైబర్, యాంటీ-బ్యాక్టీరియల్ లక్షణాలు జీర్ణ సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారు జామ ఆకు జ్యూస్ తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు ఉంటాయి. అలాగే జ్వరం వచ్చినప్పుడు జామ ఆకు రసాన్ని ఒక చెంచా మరిగించి తాగితే జ్వరం త్వరగా తగ్గుతుంది. జామ ఆకు రసం తీసుకోవడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి గణనీయంగా పెరుగుతుంది. ఇందులో అధికంగా ఉండే విటమిన్ సి శరీరం బ్యాక్టీరియాతో పోరాడటానికి సహాయపడుతుంది. ఇది ఆరోగ్య సమస్యలను నివారించి, శరీరాన్ని మరింత పటిష్టం చేస్తుంది. చర్మం, జుట్టు సమస్యలతో బాధపడేవారికి కూడా జామ ఆకు రసం మంచి పరిష్కారం. దీనిలో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు చర్మానికి సహజమైన కాంతిని ఇవ్వడమే కాకుండా జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తాయి. జామ ఆకు రసం తాగడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి, మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. ఇది గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం ద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అంతేకాకుండా డయాబెటిస్ ఉన్నవారికి కూడా ఇది ఎంతో ఉపయోగపడుతుంది. జామ ఆకులలో ఉండే పాలీఫెనాల్స్ రక్తంలో కార్బోహైడ్రేట్ల శోషణను నియంత్రించి, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. ఈ ఆరోగ్య ప్రయోజనాలను పొందాలంటే జామ ఆకులను శుభ్రం చేసి, నీటిలో వేసి మరిగించి ఆ రసాన్ని తాగవచ్చు. అయితే, ఏదైనా ఆరోగ్య సమస్య ఉన్నవారు వైద్య నిపుణులను సంప్రదించి సలహా తీసుకోవడం మంచిది.

# కాటన్ బడ్స్‌తో

## చెవులు క్లీన్ చేస్తున్నారా..?



మన చెవులను శుభ్రం చేసుకోవడానికి మనం సాధారణంగా వాడే ఇయర్‌బడ్స్, అగ్గిపుల్లలు, పిన్నులు లేదా ఇతర వస్తువులు ఎంతో ప్రమాదకరమని మీకు తెలుసా? ఈ అలవాటు మన వినికిడి శక్తిని దెబ్బతీయడంతో పాటు చెవి ఇన్ఫెక్షన్లకు కూడా కారణమవుతుంది. చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే, చెవిలో ఉండే ఇయర్‌వాక్స్ నిజానికి మన ఆరోగ్యానికి చాలా ముఖ్యం. ఇది చెవులను రక్షించే సహజ రక్షణ కవచం. సాధారణంగా చెవిలో పేరుకుపోయే ఇయర్‌వాక్స్‌ను చాలామంది మురికిగా భావిస్తారు. కానీ అది నిజం కాదు. ఇయర్‌వాక్స్ అనేది రెండు రకాల గ్రంథుల ద్వారా ఉత్పత్తి అయ్యే ఒక రక్షణ పదార్థం. ఇది చెవిలోపలి భాగాన్ని దుమ్ము, ధూళి, బ్యాక్టీరియా నుండి రక్షిస్తుంది. అలాగే చెవి లోపలి భాగాన్ని పొడిబారకుండా కాపాడుతుంది. ఇయర్‌బడ్స్‌ను చెవిలో లోపలికి తోసినప్పుడు.. అవి చెవిలోపలి సున్నితమైన చర్మాన్ని దెబ్బతీస్తాయి. అంతేకాకుండా లోపలికి నెట్టినప్పుడు, అవి ఇయర్‌వాక్స్‌ను మరింత లోపలికి నెట్టేస్తాయి. దీనివల్ల ఇయర్‌వాక్స్ బయటకు రాకుండా గట్టిపడి, చెవిలో నొప్పి లేదా వినికిడి లోపానికి దారితీస్తుంది. ఇన్ఫెక్షన్‌కు కారణం: ఇయర్‌బడ్స్ వాడినప్పుడు బయట ఉన్న బ్యాక్టీరియా చెవిలోకి ప్రవేశించి, సున్నితమైన చర్మానికి గాయాలు చేసి ఇన్ఫెక్షన్‌కు దారితీస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ వల్ల తీవ్రమైన నొప్పి, దురద, చెడు వాసన కూడా రావచ్చు. వినికిడి లోపం: ఇయర్‌వాక్స్ గట్టిపడినప్పుడు అది శబ్ద తరంగాలను కర్ణభేరికి చేరకుండా అడ్డుకుంటుంది. దీనివల్ల తాత్కాలికంగా లేదా శాశ్వతంగా వినికిడి లోపం వచ్చే ప్రమాదం ఉంటుంది. మన చెవులు వాటంతట అవే శుభ్రం చేసుకునే సామర్థ్యం కలిగి ఉంటాయి. చాలా సందర్భాలలో ఇయర్‌వాక్స్ సహజంగానే బయటకు వచ్చేస్తుంది. మీకు చెవిలో నొప్పి, దురద, లేదా వినికిడిలో ఏమైనా ఇబ్బంది ఉంటే వెంటనే స్వీయ చికిత్స మానేసి వైద్యుడిని సంప్రదించడం మంచిది. వైద్యులు మాత్రమే సురక్షితమైన పద్ధతులతో ఇయర్‌వాక్స్‌ను తొలగించగలరు. గుర్తుంచుకోండి, మన ఆరోగ్యం పట్ల మనం జాగ్రత్తగా ఉండాలి. చెవుల విషయంలో ఎప్పుడూ నిర్లక్ష్యం చేయకూడదు.

# వెండి కూడా బంగారం లెక్కనే..



అమల్లోకి రానున్న కొత్త రూల్స్..

కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వెండి ఆభరణాలకు కూడా బంగారం మాదిరిగానే హాల్‌మార్కింగ్ వ్యవస్థను ప్రవేశపెట్టనుంది. ఈ ప్రక్రియ సెప్టెంబర్ 1 నుండి అమల్లోకి రానుంది. ఈ నిర్ణయం వెనుక ప్రధాన ఉద్దేశ్యం కస్టమర్లు కొనుగోలు చేసే వెండికి స్వచ్ఛత హామీ ఇవ్వడం. ప్రస్తుతానికి ఈ హాల్‌మార్కింగ్ స్వచ్ఛందంగా ఉంటుంది. అంటే వినియోగదారులు కోరుకుంటే హాల్‌మార్క్ చేసిన వెండిని కొనుగోలు చేయవచ్చు లేదా హాల్‌మార్క్ లేని వెండిని కూడా కొనవచ్చు. అయితే భవిష్యత్తులో ఇది తప్పనిసరి అయ్యే అవకాశాలు లేకపోలేదని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. బంగారం విషయంలో హాల్‌మార్కింగ్ తప్పనిసరి అయినట్లే, వెండికి కూడా ఇదే విధానం అమలులోకి రావచ్చని భావిస్తున్నారు. హాల్‌మార్కింగ్ వల్ల వెండి ఆభరణాల ధరలు పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో ఉంది. అయితే దీని వల్ల ధరలపై ప్రత్యక్ష ప్రభావం ఉండదని నిపుణులు చెబుతున్నారు. కానీ వినియోగదారుల్లో నాణ్యత పట్ల విశ్వాసం పెరిగి, హాల్‌మార్క్ చేసిన వెండికి డిమాండ్ పెరిగే అవకాశం ఉంది. హాల్‌మార్క్ అనేది వినియోగదారుడు కొనుగోలు చేస్తున్న వెండి ఎంత స్వచ్ఛమైనదో తెలియజేసే ఒక ప్రామాణికత ముద్ర. ఇది కొనుగోలులో మోసం జరిగే అవకాశాలను తగ్గించి, వినియోగదారులు తమ డబ్బుకు పూర్తి విలువ పొందేలా చేస్తుంది.

# హీరోయిన్ మీద కిడ్నాప్ కేసు



తమిళంలో మంచి పేరున్న హీరోయిన్లలో ఒకరైన లక్ష్మీ మీనన్ విచిత్రమైన వివాదంతో వార్తల్లో నిలిచింది. ఆమెపై కేరళలోని కొచ్చిలో కిడ్నాప్ కేసు నమోదు కావడం గమనార్హం. అంతేకాక ఆమె పరారీలో ఉంది. ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని ఆమె కిడ్నాప్ చేసి హింసించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఇంతకీ ఏం జరగిందంటే..?కొచ్చిలో ఇటీవల ఒక బార్ దగ్గర లక్ష్మీ మీనన్, ఆమె స్నేహితులకు.. ఒక ఐటీ ఉద్యోగి బృందంతో గొడవ జరిగింది. ఐతే ఆ గొడవ కాస్త సద్దుమణిగాక కూడా లక్ష్మీ మీనన్, ఆమె స్నేహితులు ఊరుకోలేదు. పంతం పట్టి ఒక సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని తమ వాహనంతో వెంబడించారు. ఆ వ్యక్తిని ఒక చోట పట్టుకుని కారులోకి బలవంతంగా ఎక్కించారు. లోపల అతడిపై తీవ్రంగా దాడి చేశారు. దీంతో ఆ ఉద్యోగి తనను కిడ్నాప్ చేసి దాడి చేశారంటూ లక్ష్మీ మీనన్, ఆమె స్నేహితులపై కేసు పెట్టాడు. ఐతే పోలీసులు అరెస్ట్ చేయడానికి వెళ్తే లక్ష్మి వారి చేతికి చిక్కలేదు. ఆమె పరారీలో ఉందని పోలీసులు తెలిపారు. ఆమె కోసం గాలింపు చేపడుతున్నట్లు వెల్లడించారు. లక్ష్మి మీనన్ చాలా చిన్న వయసులోనే సినిమాల్లోకి అడుగు పెట్టింది. తమిళంలో ఆమెకు మంచి పేరు తెచ్చిపెట్టిన 'కుంకి' (తెలుగులో గజరాజు)లో నటించే సమయానికి ఆమె వయసు 19 ఏళ్లే. కోలీవుడ్లో ఇంకా పాండియనాడు, నాన్ సిగప్పు మనిదన్, జిగర్ తండా లాంటి సూపర్ హిట్ సినిమాల్లో ఆమె నటించింది. మాతృ భాష మలయాళమే అయినా ఆమెకు తమిళంలోనే మంచి పేరు వచ్చింది. డబ్బింగ్ సినిమాలతో లక్ష్మికి తెలుగులోనూ మంచి గుర్తింపే లభించింది. ఈ మధ్య ఆమెకు కాస్త సినిమాలు తగ్గాయి. ఇలాంటి టైంలో ఈ వివాదంతో వార్తల్లోకి వచ్చింది.

# అఖండ 2 ప్రోగ్రెస్...



నందమూరి అభిమానులు విపరీతమైన ఎగ్జైట్ మెంట్ తో ఎదురు చూస్తున్న అఖండ 2 విడుదల సెప్టెంబర్ 25 ఉండదనే క్లారిటీ దాదాపు వచ్చినట్టే. నిజానికి ఈ డేట్ ని ఎలాగైనా చేరుకోవాలనే లక్ష్యంతో దర్శకుడు బోయపాటి శీను తన రెగ్యులర్ స్టైల్ ని పక్కనపెట్టి మరీ షూటింగ్ వేగంగా చేశారు. బాలకృష్ణ పూర్తిగా సహకరించి సకాలంలో డబ్బింగ్ కూడా అయిపోగొట్టేసి టీమ్ కి టెన్షన్ లేకుండా చేశారు. అయినా సరే పోస్ట్ ప్రొడక్షన్ పనులతో పాటు విఎఫెక్స్ వర్క్స్ ఇంకా పెండింగ్ ఉండటంతో ఒత్తిడి తీసుకోవడం ఇష్టం లేక వాయిదా నిర్ణయం తీసుకున్నారని ఇన్ సైడ్ టాక్. కొత్త డేట్ ఇంకా ప్రకటించలేదు. అదే రోజు ఓజి ఉంది కాబట్టి పోస్ట్ పోన్ చేస్తున్నారనే ప్రచారంలో నిజం లేదనేది యూనిట్ చెబుతున్న మాట. దసరా సెలవులు ఉంటాయి కాబట్టి క్లాష్ ఉన్నా లేకపోయినా అఖండ 2 చూసే ఆడియన్స్ శాతం ఎంత మాత్రం తగ్గిపోదని అంటున్నారు. సరే దీని సంగతలా ఉంచితే రాజా సాబ్ వదులుకోబోయే డిసెంబర్ 5న అఖండ 2 రావొచ్చనే ప్రచారానికి ఇంకా అధికారిక ముద్ర పడాల్సి ఉంది. ఎలాగూ 2026 సంక్రాంతి ప్యాక్ అయిపోయింది కాబట్టి అప్పటిదాకా ఆగే ఛాన్స్ లేదు. పుష్ప 2, యానిమల్, అఖండ గతంలో డిసెంబర్ లోనే వచ్చి బ్లాక్ బస్టర్లు సాధించి రికార్డులు తుడిచిపెట్టాయి.సో అది ఖచ్చితంగా మంచి ఆప్షనే. ప్రమోషన్లు మాత్రం అఖండ 2కి ఇప్పట్లో మొదలుపెట్టేలా లేరు. ఒకవేళ డిసెంబర్ అయితే ఇంకా చాలా టైం ఉంది కాబట్టి వెయిట్ చేస్తారు. తమన్ పాటలు ఇంకా బయటికి రాలేదు. ఈసారి అదిరిపోయే ఆల్బమ్ ఉంటుందని ఫ్యాన్స్ చాలా ఆశలు పెట్టుకున్నారు. సంయుక్త మీనన్ హీరోయిన్ గా నటించిన ఈ డివోషనల్ యాక్షన్ డ్రామాలో ఆది పినిశెట్టి విలన్ గా నటించాడు. రషెస్ చూసిన వాళ్ళు కంటెంట్ టెర్రిఫిక్ గా ఉందని, అఖండని మించి విజువల్స్ అదిరిపోయాయని అంటున్నారు. అదే నిజమైతే మాత్రం బాలయ్య విశ్వరూపానికి ఈసారి ఎలాంటి రికార్డులు బద్దలు కాబోతున్నాయో చూడాలి.

# పో కబడ్డీ లీగ్ సీజన్-12....




**-విశాఖలో ఘనంగా ప్రారంభం...**

ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 ఆగస్టు 29 నుంచి విశాఖపట్నంలో ఘనంగా ప్రారంభం కానుంది. గత 11 సీజన్లలో ఒక్కసారి కూడా ఛాంపియన్‌గా నిలవలేని తెలుగు టైటాన్స్, ఈసారి టైటిల్ సాధించాలనే పట్టుదలతో బరిలోకి దిగుతోంది.గత సీజన్‌లో 22 మ్యాచ్‌లలో 66 పాయింట్లతో ఏడవ స్థానంలో నిలిచి ప్లేఆఫ్స్‌కు చేరుకోలేకపోయిన టైటాన్స్, ఈసారి కోచ్ కృష్ణన్ కుమార్ హుడా నాయకత్వంలో బలమైన జట్టుతో సిద్ధమైంది. విశాఖపట్నం వేదికగా జరిగే ఈ సీజన్ ప్రారంభం, రాష్ట్ర క్రీడాభిమానులకు ఉత్సాహాన్ని నింపనుంది. తెలుగు టైటాన్స్ ఈ సీజన్‌లో కొత్త ఉత్సాహంతో కనిపిస్తోంది. గత సీజన్‌లోని లోపాలను సరిదిద్దుకుని, జట్టు కూర్పులో కీలక మార్పులు చేసిన టైటాన్స్, రైడర్లు మరియు డిఫెండర్ల సమతుల్య కలయికతో బలంగా కనిపిస్తోంది. కోచ్ కృష్ణన్ కుమార్ హుడా ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపడంతో పాటు, వ్యూహాత్మక ఆటతీరుపై దృష్టి సారించారు. ఈ సీజన్‌లో టైటాన్స్ ప్రదర్శన కీలక ఆటగాళ్ల సామర్థ్యంపై ఆధారపడి ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో జరిగే ఈ సీజన్ ప్రారంభ మ్యాచ్‌లు క్రీడాభిమానులకు ఉత్కంఠభరిత అనుభవాన్ని అందించనున్నాయి. సొంత గడ్డపై ఆడే తెలుగు టైటాన్స్‌కు స్థానిక ప్రేక్షకుల మద్దతు అదనపు బలంగా నిలవనుంది. లీగ్ ఆరంభంలోనే బలమైన ప్రదర్శనతో జోరు అందుకుంటే, టైటాన్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకునే అవకాశాలు మెరుగవుతాయి. ఈ సీజన్‌లో ఇతర జట్లతో పోటీ తీవ్రంగా ఉన్నప్పటికీ, టైటాన్స్ జట్టు సమిష్టి కృషితో ముందడుగు వేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రో కబడ్డీ లీగ్ సీజన్-12 ఈసారి దేశవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులను ఆకట్టుకోనుంది. తెలుగు టైటాన్స్ టైటిల్ గెలవాలనే ఆకాంక్షతో ఉన్న ఈ సమయంలో, జట్టు ప్రదర్శనపై అందరి దృష్టి నెలకొంది. విశాఖపట్నంలో జరిగే తొలి మ్యాచ్‌లతో సీజన్ శుభారంభం కానుంది, మరియు తెలుగు టైటాన్స్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చరిత్ర సృష్టించాలని ఆశిస్తోంది.

# రోహిత్ శర్మను ఎదుర్కోవడం చాలా కష్టం






రోహిత్ శర్మ'హిట్‌మ్యాన్'గా పేరుగాంచిన రోహిత్, వన్డే క్రికెట్‌లో అద్భుతమైన రికార్డులను నెలకొల్పాడు. ముఖ్యంగా ఆయన బాదిన మూడు డబుల్ సెంచరీలు ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచిపోయాయి. వన్డే క్రికెట్‌లో ఒకే ఆటగాడు మూడు సార్లు డబుల్ సెంచరీ సాధించడం అరుదైన ఘనత. రోహిత్ సాధించిన ఆ మైలురాళ్లు ఆయన ప్రతిభ, సహనం, స్ట్రోక్ ప్లేకు నిదర్శనం.2019 వన్డే వరల్డ్‌కప్‌లో రోహిత్ శర్మ చేసిన ప్రదర్శన మరువలేనిది. ఆ టోర్నీలో ఆయన వరుసగా సెంచరీలు సాధిస్తూ టీమిండియాను సెమీఫైనల్స్ వరకు నడిపించాడు. ఆ వరుస సెంచరీలు రోహిత్ కెరీర్‌లోనే కాదు, వరల్డ్‌కప్ చరిత్రలో కూడా ఒక గోల్డెన్ చాప్టర్‌గా నిలిచాయి. అప్పట్లో హిట్ మ్యాన్ పది ఓవర్ల తర్వాత కూడా క్రీజులో ఉంటే బౌలర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తేవి. ఇదే విషయాన్ని ఇంగ్లండ్ బౌలర్ మార్క్ వుడ్ కూడా చెబుతున్నాడు.ప్రస్తుత క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్లలో ఒకరిగా నిలిచిన ఇంగ్లండ్ పేసర్ మార్క్ వుడ్, భారత బ్యాటర్లలో తాను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బ్యాటర్లలో రోహిత్ శర్మ ఒకడని చెప్పాడు.గాయాలు, వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్ కారణంగా తాను అనుకున్నన్ని మ్యాచ్‌లు ఆడలేకపోయినా, భారత్‌పై ఎక్కువ మ్యాచ్‌లు ఆడిన వుడ్ తన అనుభవాన్ని పంచుకున్నాడు.'నా కెరీర్‌లో రోహిత్ శర్మకు బౌలింగ్ చేయడం చాలా కష్టమని అనిపించింది. షార్ట్ బాల్ వేసినప్పుడు అతడిని ఔట్ చేసే అవకాశం ఉందని అనిపిస్తుంది. కానీ అతడు ఆ రోజు ఫామ్‌లో ఉంటే ఇక చెప్పాల్సిన అవసరం లేదు. బంతిని ఎంత గట్టిగా బాదుతాడంటే ఆపడమే కష్టం అవుతుంది. అతడి బ్యాట్ చాలా పెద్దగా అనిపించేది, ఎప్పటికప్పుడు ఇంకా పెద్దదవుతున్నట్టే అనిపించేది' అని వుడ్ ది ఓవర్‌లాప్ క్రికెట్ పాడ్‌కాస్ట్ లో చెప్పాడు.'కోహ్లీ విషయానికి వస్తే, అతడు అద్భుతమైన పోటీదారు. నాలుగు, ఐదో స్టంప్ ప్రాంతంలో బౌలింగ్ చేస్తే అక్కడ అతడికి బలహీనత ఉందని అనిపించేది. కానీ నేను అక్కడ వేసినప్పుడు అతడు ఒక్కసారి కూడా తప్పించుకోలేదనిపించేది. కాబట్టి అది కూడా కష్టం' అని వుడ్ అన్నాడు. టీమిండియా క్రికెటర్లలో తాను ఎదుర్కొన్న క్లిష్టమైన మూడో బ్యాటర్ రిషబ్ పంత్ అని చెప్పుకొచ్చాడు. 'పంత్‌పై బౌలింగ్ చేయాలంటే ధైర్యాన్ని నిలబెట్టుకోవాలి. ఎందుకంటే అతడు చాలా అంచనా వేయలేని ఆటగాడు. అతడు అక్కడే నిలబడి కఠినమైన బంతి కోసం వేచి చూసి దానిని ఆడతాడు. కానీ ఎప్పుడూ ఒకే రకమైన బౌలింగ్ చేస్తే తనకు నచ్చిన చోట బంతిని కొడతాడు' అని వుడ్ వివరించాడు.'అందుకే బౌలింగ్‌లో మిక్స్ అవసరం. పాత బంతి అయితే అది ఎప్పుడూ అంచనా వేయలేనిది. స్లోయర్ బాల్, లేదా చాలా ఎత్తైన బౌన్సర్, లేదా వేగవంతమైన యార్కర్ లాంటి చిన్న చిన్న మార్పులు చేయాలి' అని మార్క్ వుడ్ పాడ్‌కాస్ట్‌లో పంచుకున్నాడు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com